17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024 | పేజీలు 15

ఆసుపత్రిలో మళ్లీ

# దొంగలు పడ్డారు




## మళ్లీ చోరీకి గురైన టీవీ

**చోరీ వ్యవహారం పై అనేక అనుమానాలు**

**ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**ఆసుపత్రిలో జరుగుతున్న వరుస చోరీలపై ప్రజల్లో ఆందోళన**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మళ్ళీ చోరీ జరిగింది. మరోసారి ఏకంగా టీవీ ని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారని తెలిసింది. ఈ అంశానికి సంబంధించి గతంలో కూడా భారీ వ్యయం తో కూడిన టీవీ ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకోవడంతో ఇప్పటివరకు ఆ విషయాన్ని బయటికి



మిగతా 3లో



## అనంత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ధీరుడు...

### ఆర్డీటీకి కాదు.. అనంతకు పేరు రావాలని పరితపన...

- పేరెన్నికగన్న ఆరు క్రీడలకు ప్రోత్సాహం..
- దులీప్ ట్రోఫీ నిర్వహణతో 150 దేశాల్లో మార్మోగిన అనంత పేరు
- ఆస్ట్రేలియా మోడల్ పిచ్ అంటూ మాజీ క్రికెటర్ చేతన్ శర్మ ప్రశంస..
- పర్ఫెక్ట్ టెస్ట్ వికెట్ అంటూ శ్రేయస్ అయ్యర్ అభిప్రాయం...
- అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులకు సదుపాయాల పట్ల బీసీసీఐ హర్షం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా అంటేనే కరవు, కక్షలు, కార్పణ్యం అన్న ముద్ర ఉంది. అలాంటి అభిప్రాయాలను తొలగిస్తూ ఆర్డీటీ సంస్థ ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న.. మానవసేవే మాధవసేవ.. అన్న సూక్తులకు వాస్తవ రూపం ఇస్తూ అనేక సేవా కార్యక్రమా లు నిర్వహిస్తోంది. మహిళ సాధికారత తో పాటు రైతులకు సాగునీటి వనరులను సమకూర్చేందుకు కృషి చేసింది. విద్య, వైద్య రంగాల్లో ఆర్డిటి చేసిన కృషిని ఎవరూ మరచిపోలేరు. ఎంతోమంది నిరుపేదల సొంతింటి కలను ఆర్డిటి సాకారం చేసింది.

### ఇవన్నీ ఒక వైపు అయితే..!!

2002లో అనంతపురం శివారులో 32 ఎకరాల క్రీడా మైదానాన్ని మాంఛోఫెర్రర్ ఏర్పాటు చేశారు. అంతర్జాతీయంగా అనంతపురానికి ఖ్యాతి రావాలంటే క్రీడలతోనే సాధ్యమవుతుందని విశ్వసించిన మంచో క్రీడా గ్రామం నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఆర్డిటి క్రీడా మైదానంగా జిల్లా వాసులు సంబోధిస్తున్న.. దానికి అనంత క్రీడా గ్రామంగా నామకరణం చేశారు. దీని వెనుక అంతర్జాతీయంగా అనంతకు ఖ్యాతిని తెచ్చి పెట్టాలన్నది మాంఛో ప్రధాన ఉద్దేశం.

# ది లెజెండ్ మాంఛో!



04



పోలీసుల చేతికి చిక్కిన

## సైబర్ నేరగాళ్లు

- ముంబై పోలీసులమంటూ బెదిరింపులు
- ఓ వ్యక్తి నుంచి రూ.33లక్షలు కాజేసిన వైనం
- సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
- ఆరుగురు అరెస్టు
- సైబర్ నేరగాళ్లపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎస్పీ వి.రత్న

ధర్మవరం మేజర్ న్యూస్: ముంబై పోలీసులమంటూ ఓ వ్యక్తిని బెదిరించి అతన్ని నుంచి రూ.33 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లను జిల్లా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్లకు అడ్డుకట్ట వేయడమే కాకుండా ఆరుగురును అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్టు సత్యసాయిజిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో దర్మవరం డి.ఎస్.పి టి.శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ బి.శ్రీనివాసులుతో కలిసి ఎస్పీ అరెస్టు

మిగతా 2లో



## గో బ్యాక్ మార్వాడి..

- స్థానిక మొబైల్ వర్కర్ల ఉపాధి అవకాశాలను కాపాడాలని ఆందోళన..
- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలో మార్వాడీలు రోజురోజుకు చెలరేగిపోతున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటామని వచ్చిన వారు నేడు వ్యాపార రంగాలలో పాతుకుపోయారు. ప్రస్తుతం మొబైల్ రంగంలో స్థానికంగా ఉన్న మొబైల్ వర్కర్లకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారు. దీంతో స్థానిక మొబైల్ వ్యాపారులు అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. గో బ్యాక్ మార్వాడి నినాదాలతో హోరెత్తిం చారు. కమల నగర్ లో షాపుల యజమానులకు రెట్టింపుల అడ్వాన్స్ లు, అద్దెలు చెల్లిస్తామని ఆశ చూపుతో తమను

మిగతా 2లో

## ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం..



ఎక్యూప్మెంట్ ప్రారంభత్సవం లో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి

08

## ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ నివేదిక రూపొందించాలి

కలెక్టర్



08



## ప్రతి ఎకరాకు, చెరువుకు నీరివ్వాలి

- ప్రజలకు జవాబుదారీగా, బాధ్యతగా అధికారులు పనిచేయాలి
- క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. కెనాల్ చుట్టూ తిరగాలి.. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం
- మేము ఖచ్చితంగా ప్రజల కోసమే పని చేస్తాం.. ఎలాంటి మొహమాటానికి తావు లేదు
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకు నీరు ఇవ్వాలని, ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబుదారీతనంతో పనిచేయాలని రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

మిగతా 3లో



## జూనియర్ ఖో ఖో క్రీడాకారులకు
# క్రీడా దుస్తుల వితరణ..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడులో చదువుతున్న అండర్14 ఖోఖో క్రీడాకారులకు రాప్తాడు వాసి పంపుకొండ వారి అవ్వ పంపు వన్నమ్మ జ్ఞాపకార్థం 5,000 విలువైన 15 క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీలు రాజశేఖర్ రెడ్డి, ఎన్. కేశవమూర్తి ,సీనియర్ క్రీడాకారులు సి ఆదినారా యణ, తరుణ్ చైతన్య, నగేష్ పాల్గొన్నారు. క్రీడా దుస్తులు పంపిణీ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివ హర్షం వ్యక్తం చేశారు.

# పోలీసుల చేతికి చిక్కిన సైబర్ నేరగాళ్లు

⏩ మొదటి పేజీ తరువాయి

వివరాలను వెల్లడించారు. పట్టణానికి చెందిన వైద్యులు సూర్యనారాయణరెడ్డి గగత నెల 18న ఉదయం 9గంటల సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ముంబై పోలీసులలోగో ఉన్న వ్యక్తి 91775 97242 పోన్నెంబర్కు వ్యాట్సాప్ కాల్ చేసినట్టు ఆమె తెలిపారు. సదరు సూర్యనారాయణరెడ్డితో ముంబై పోలీసులు మాట్లాడుతూ...మేము ముంబై పోలీసులమని నీపై మా వద్ద కేసు రిజిస్ట్రర్ అయిందని పేర్కొన్నారన్నారు. అందుకు కారణం నరేష్ గోయల్ అనే వ్యక్తి రూ.500 కోట్ల రుపాయిలు కెనరా బ్యాంకులో అప్పు తీసుకుని ఆ డబ్బులను నరేశ్ గోయల్ తమ సంస్థకు వాడకుండా ప్రజల వద్ద నుండి డబ్బులు తీసుకుని ఆకౌంట్లో వేసిన డబ్బులకు కమీషన్రూపంలో పిర్యాదుకు రూ.20లక్షలు వచ్చినట్టు అతని ఫేక్ ఆధార్కార్డు. ఫేక్ బ్యాంక్ స్టేట్ మెంట్లను చూపించి అతన్ని నమ్మించారన్నారు. ఈ కేసు నుండి బయటవడాలంటే నీవు రూ.33లక్షలు మా అకౌంట్లోకి వేయాలని వేయకపోతే నిన్ను, నీ కుటుంబసభ్యులను అరెస్టు చేసి ముంబైకి తీసుకెళ్తామని సూర్యనారాయణరెడ్డిని బెదిరించినట్టు ఎస్పీ పేర్కొన్నారు. దీంతో ఆందోళన చెందిన సూర్యనారాయణరెడ్డి గత నెల 20న ధర్మవరం పట్టణంలోని ఎస్బీఐ బ్యాంక్ నుం చి రూ.20లక్షలను ఆర్టీ జీఎస్ ద్వారావారి చెప్పినట్టు మంగమద్దల ఎంటర్ప్రైజెస్ అకౌంటెనెంబర్ 8856210000018823 కి చెల్లించగా మరో ఐడీబీఐ బ్యాంకు ద్వారా మరో రూ.13లక్షలు అదే ఖాతాలోకి జమచేయడం జరిగిందన్నారు. డబ్బు చెల్లించినతరువాత అసలు విషయం తెలుసుకుని మోసపోయామని దీంతో రూ.33లక్షలు పోగొట్టుకోవడంతో విధిలేని పరిస్థితిలో 22-08-24 బాదితులు తమకు పిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. తన ఆదేశాల మేరకు ధర్మవరం వన్టన్ పోలీసులు సైబర్ నేరగాళ్లు కడపజిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దాసిలియజెర్, నంద్యాల జిల్లా అయ్యలూరుకు చెం దిన మంగమద్దల ప్రహల్లాద్, కడపజిల్లా శివానంద పురానికి చెందిన నగలరావు స్వామి దాను, నంద్యాలలోని వెంకటాచలం కాలనీకి చెందిన అల్లుఅంబిరెడ్డి, ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామానికి చెందిన బెలగడ కిశోర్, బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండల గుడిపల్లి కి చెందిన జావిద్ లపై క్రైమ్ నెంబర్155-2024, 318(4), 351(3) కేసు నమోదు చేసి సైబర్ పోలీసులకు పంపడం జరిగిందన్నారు. సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డి, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర రావు, ఏఆర్ పీసీలు కిరణ్కుమార్, మల్లికార్జున, వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ చలమారెడ్డి, శివశంకర్, అబ్దుల్లా, దివాకర్, రాజు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసినట్టు ఎస్పీ తెలిపారు.

# గీత కార్మికులకు పది శాతం మద్యం దుకాణాల కేటాయింపు హర్షనీయం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీలో పది శాతం దుకాణాలను గీత కార్మికులకు రిజర్వేషన్ లో భాగంగా అవకాశం కల్పించడం హర్షనీయమని తెదేపా విభాగం గీత కార్మికులు ఈడిగ వేణు గౌడ్, జగదీష్, ఈడిగ విశ్వనాథ్, పుల్లయ్య తెలిపారు. గురువారం తెదేపాకు చెందిన గీత కార్మికులు విలేకరులతో మాట్లాడారు. నూతన ఎక్సైజ్ పాలసీ మంత్రివర్గ ఉప సంఘం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 10శాతం దుకాణాలను కేటాయించాలని సిఫారసు చేయడం , అందుకు కేబినెట్ సమ్మతించడం గీత కార్మికులను ఆదుకోవడమేనని సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,736 మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 10 శాతం ( 340 ) దుకాణాల నిర్వహణకు అవకాశం కల్పించడం తమను ఆర్థికంగా ఆదుకోవడమేనని సంతోషం వ్యక్తం చేశారు. తమకు గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు గీత కార్మికులు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

## విద్యాశాఖలో సహాయ సంచాలకుల
# అక్రమ పదోన్నతులు రద్దు చేయండి

### ఉన్నతాధికారుల అవినీతి ,అక్రమాలపై చర్యలు తీసుకోండి

### డీఈవో, డివైఇఓ, డైట్ ప్రిన్సిపాల్ పదోన్నతులపై జ్యుడిషియల్ విచారణ జరపాలి : నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యా శాఖలో సహాయ సంచాలకుల అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని లేఖ ద్వారా కోరారు. గత ఐదు సంవత్సరాలుగా అసిస్టెంట్ డైరెక్టర్లు విద్యాశాఖ లో అక్రమంగా రాజ్యమేలుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అవినీతి ,అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఈవో, డివైఇఓ, డైట్ ప్రిన్సిపాల్ పదోన్నతులపై జ్యూడిషియల్ విచారణ జరపాలని అభ్యర్థించారు.

విద్యాశాఖలో సహాయ సంచాలకుల క్యాడర్ స్ట్రెంత్ 72 కాగా ప్రస్తుతం పని చేస్తున్నది రెట్టింపు గా ఉందన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జీవో ఎం.ఎస్ .నెంబర్:505, జీవో ఎం.ఎస్. నెంబర్73 ల ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ పోస్టులకు పదోన్నతి పై డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు, లెక్చరర్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, డైట్ సీనియర్ లెక్చరర్లు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ల నుండి 12 పాయింట్ సైకిల్ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ సైకిల్ నందు రెండు పాయింట్లు మాత్రమే అసిస్టెంట్ డైరెక్టర్లకు కేటాయించబడ్డాయి. కానీ వన్ టైం ఎగ్జమ్షన్, స్పెషల్ పర్మిషన్ అని కొత్త జీవోలు తెచ్చి సైకిల్ లో అన్ని పోస్టులను అసిస్టెంట్ డైరెక్టర్ల కు పదోన్నతి కల్పించారు. ఉపాధ్యాయుల పదోన్నతుల అవకాశాలను కొల్లగొట్టారని ఆరోపించారు. ఏపీఇఎస్ 2017 నియమాలు తుంగలోకి తొక్క పడ్డాయని సోదాహరించారు. రాష్ట్రంలో 13 పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను డివైఈవో పోస్టులుగా మార్చి వాటిని అసిస్టెంట్ డైరెక్టర్లకు రిజర్వ్ చేయమని అడ్డగోలు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. డైట్ ప్రిన్సిపాల్ పోస్టులు ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ డైట్ లెక్చరర్లు పదోన్నతి అర్హులు. విద్యార్హత లేకపోయినా, ఫీడర్ క్యాటగిరి కాకపోయినా, విద్యానుభవం లేని అసిస్టెంట్ డైరెక్టర్లకు డైట్ ప్రిన్సిపాల్ గా ఏడుగురికి పదోన్నతి కల్పించారని విశదీకరించారు. ఇది చట్ట విరుద్ధమన్నారు. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సీనియర్ డైట్ లెక్చరర్లుగా పదోన్నతికి అర్హులైనప్పటికీ పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుకు పూర్తి అదనపు బాధ్యతలు తీసుకునే హక్కు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఉన్నప్పటికీ నిరాకరించడం వివక్షాపూరితమన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ లను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం బాధాకరమన్నారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టు అకాడమిక్ పోస్ట్ అని తెలుపుతూ ఆ బాధ్యత కలిగిన వారు ఇయర్ ప్లాన్ లు, యూనిట్ ప్లాన్లు, యూనిట్ టెస్ట్ లు ,కరిక్యులర్, కో కర్యులర్ కృత్యాలను సిద్ధం చేయడానికి ఉపాధ్యాయులకు మార్గం నిర్దేశాలు చేయవలసి ఉంటుందని చెప్పారు. ప్రధానో ఉపాధ్యాయులకు డిప్యూటీ డిఈవోలుగా పదోన్నతి కల్పించడం ద్వారా వారు మాత్రమే న్యాయం చేయగలుగుతారని విశ్లేషిస్తూ ఏపీఇఎస్ 2017 నియమాలలో ఎక్కడ అసిస్టెంట్ డైరెక్టర్లను డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్ట్ కు బదిలీ చేసే అవకాశం అందించబడలేదని అయినా వారికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం ద్వారా విద్యా వ్యవస్థ అతలాకుతలంగా మార్చబడుతోందని వివరించారు. రాష్ట్రంలో 22 మంది పైగా అసిస్టెంట్ డైరెక్టర్లు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. అక్రమ కన్వర్షన్ లను రద్దు చేసి, రీకాల్ చేయాలని కోరారు.

రాష్ట్ర విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్లు అక్రమంగా రాజ్యమేలుతున్నారని, అక్రమ పదోన్నతులపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి విచారణ జరిపి అకాడమిక్ పోస్ట్ ల నుండి వారిని రిలీవ్ చేయాలని, వారి అక్రమ పదోన్నతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# గో బ్యాక్ మార్వాడి..

⏩ మొదటి పేజీ తరువాయి

వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. వలస వచ్చిన వారి ఆగ డాలకు అడ్డుకట్ట వెయ్యకపోతే స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువత పెడ దావ పడుతుందని ఆందోళన చెందారు. ఇప్పటికే పలువురు మొబైల్ వర్కర్లు ఉపాధి లేక రోడ్డుపాలయ్యారని వాపోయారు. తక్షణమే మార్వా డీలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనంతపురం మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఫరూక్, మొబైల్ సంఘం వ్యవస్థాపకులు చంద్రశేఖర్, కార్యదర్శి హరేంద్ర, సంయుక్త కార్యదర్శి రంజిత్ మధు సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. మొబైల్ వర్కర్ల ధర్నాకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేపీ నారాయణస్వామి, బీసీ నాయకులు శ్రీరాములు పోతులయ్య, దళిత సంఘం నాయకులు బికేఎస్ ఆనంద్, ఓబుళపతి, సిఐటియు నాగేంద్ర కుమార్, రైతు సంఘం శివారెడ్డి, గుజ్జల లక్ష్మణ్, శాంత కుమార్, నగేష్ తదితరులు హాజరై తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

# స్వచ్ఛతపై బడి పిల్లలకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడి పిల్లలు స్వచ్ఛత పట్ల అవగాహన పెంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కు తమ వంతు బాధ్యతతో ముందుకు సాగాలని మండల పరిషత్తు విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ (సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ అధ్యక్షతన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. ప్రతిరోజు ఒకటి చొప్పున మండల వ్యాప్తంగా పారిశుద్ధ్యం పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానం, వాటితో సంపద సృష్టించడంపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పరిసరాల స్వచ్ఛతకు తమ వంతు బాధ్యత వహిస్తామని విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్, సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### మునగాకు శరీరానికి సంపూర్ణ శక్తిని ఇస్తుంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారాన్ని తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని సర్పంచ్ మోనాలిసా, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ మనకు అందుబాటులో లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, మాంసకృత్తులు లాంటివి ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం లోపం ఏర్పడితే రక్తహీనతకు దారితీస్తుందని గుర్తు చేశారు. మునగాకు ఆహారంగా తీసుకుంటే శరీరానికి అన్ని రకాల శ్రేష్కరమని సూచించారు. మునగాకు తినడం వల్ల రక్తంలో గ్లూకోస్ స్థాయి తగ్గుతుందని, రక్తంలో కొవ్వు స్థాయిలను తగ్గిస్తుందని, మల బద్ధకాన్ని నిర్మూలిస్తుందని తెలిపారు. మునగాకు తీసుకుంటే మహిళ నెలసరి సమయంలో వచ్చే నొప్పులు తగ్గిస్తుందని, సాధారణంగా సంపూర్ణ శక్తిని అందిస్తుందని, కావున మునగాకు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. రక్తం వృద్ధి కొరకు బీట్రూట్, పాలకూర, గోంగూర, బచ్చల కూర, ఉమ్మడి గింజలు లాంటివి ఆహారంలో తీసుకుంటే మేలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, జానకి, స్వరూప రాణి, హెలినా రాణి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి డీ.జగదీష్ పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ జగదీష్ 67వ జన్మదిన వేడుకలను పాత గుంతకల్లు హమాలీ ఆఫ్ఫీస్ నందు ఘనంగా జరుపుకోవడం జరిగంది. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి అధ్యక్షులు టీ సురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యులుగా హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్, కార్యదర్శి బి మహేశ్, మల్లయ్య, రామాంజినేయులు, చిదంబరం, లింగన్న, సకరప్ప, నబీ, రమేష్, హమాలీ లు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో మళ్లీ దొంగలు పడ్డారు

**మొదటి పేజీ తరువాయి**

రాకుండా ఎవరిని పట్టుకోకుండా కథ సుఖాంతం చేశారు. అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మరోసారి టీవీ ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకోవడంతో వరుస చోరీలపై అనేక అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల వ్యవహారం నిత్య కార్యంగా మారిపోయింది. నిత్యం సెక్యూరిటీ సిబ్బంది సూపర్వైజర్లు వారిని పర్యవేక్షించే మేనేజర్లు ఉన్నప్పటికీ ఆసుపత్రిలో చోరీలు జరగడం పరిపాటిగా మారింది. ఆసుపత్రిలో నిత్యం ఏదో ఒక చోరీ జరగడం ఆనవాయితీగా మారిన నేపథ్యంలో ఈ అంశానికి సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో లక్షల రూపాయల వ్యయంతో కూడిన టీవీని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మరువకముందే మరో టీవీని ఎత్తుకెళ్లిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

ఆసుపత్రి ప్రాంగణంలో నిత్యం సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణ ఉన్నప్పటికీ చోరీలు జరుగుతుండగా వారు ఏమి వ్యవహరిస్తున్నారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో చీకటి పడితే చాలు ప్రతి గంటకు ఒక సెల్ ఫోన్ ప్రతిరోజు ఒక ద్విచక్ర వాహనం ఆటోలకు సంబంధించిన సామాగ్రి ఎత్తుకెళ్లడం రోజువారి తంతుగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో ఇలాంటి వ్యవహారం కొనసాగుతున్నడంపై రోగులు వారి బంధువులలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇంత తంతు జరుగుతుంటే ఆసుపత్రి వర్గాలు ఏమి చేస్తున్నాయి అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న రోజువారి తంతు అనేక అనుమానాలకు తావిస్తోంది. లక్షల వ్యయంతో ఆసుపత్రి ప్రాంగణంలో సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసిన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందంటూ ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా వచ్చే వ్యక్తులపై నోరు పారేసుకోవడం తమ బంధువులు లోపల ఉన్నారు అంటే



వారిపై విరుచుకు పడడం తప్ప దొంగతనాలను మాత్రం ఆపడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తున్నారు.

నిత్యం రద్దీగా ఉండే ఓపి ప్రాంతంలోని టీవీని ఎత్తుకెళ్లడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని నిత్యం ప్రజలు సంచరించే చోటులో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న అనేక అంశాలకు సంబంధించి ఉన్నతాధికారులకు కనీస సమాచారం కూడా లేకుండా వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పరిధిలో క్యాజువాలిటీ పైన రెండు రూములను సిరాలజీకి అందించారు అయితే వాటికి సంబంధించి వారు వినియోగించుకోకుండా ఖాళీగా వదిలే శారు. ఆసుపత్రిలో ఎలాంటి రూములు ఉన్నాయి ఎవరికి కేటాయించాము అనే కనీస సమాచారం కూడా అధికారులకు లేదని తీవ్రంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్న ఆసుపత్రి ఉన్నతాధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంపై వారిపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సంబంధిత టీవీలకు సంబంధించిన యాజమాన్యమే వాటిని వారి సిబ్బందితో తీసుకెళ్లారని ఆలస్యంగా తెలుస్తోంది. కనీస సమాచార అందించకుండా ఎలా తీసుకెళ్తారంటూ ప్రశ్నిస్తున్నారు. అసలు వ్యవహారం ఏంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

# ఆరో రోజు విధులకు దూరంగా తాగునీటి కార్మికులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తమ పెండింగ్ వేతనాలుతో పాటు అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉరవకొండ గ్రామీణ తాగునీటి సరఫరా కార్మికులు ఆరో రోజు విధులను బహిష్కరించారు. గురువారం తాగునీటి సరఫరా కార్మికులు మాట్లాడుతూ తమకు రావాల్సిన 9నెలల వేతనాలు చెల్లించడంలో గుత్తేదారులు, జిల్లా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని వాపోయారు. కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించి, తక్షణమే 9 నెలల వేతనాలను చెల్లించేందుకు అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తమ పెండింగ్ వేతనాలు చెల్లించేంతవరకు విధులకు హాజరు అయ్యేందుకు అంగీకరించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, ఉమాపతి, మల్లికార్జున, రామాంజనేయులు, సాదిక్ వలి, కొల్లప్ప, తిప్పయ్య, ఎర్రలింగప్ప, లక్ష్మీనారాయణ, వన్నూరు స్వామి, రమేష్ బాబు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో మూడవరోజు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు 19 గ్రామ పంచాయతీలందు మూడవ రోజు కూడా నిర్వహించడం జరిగింది. మూడవ రోజు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి షేక్ షఫీ పాల్గొన్నారు. గురువారం క్లీనింగ్, పారి శుద్ధ్యం కార్యక్రమాలు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ క్లీనింగ్ మరియు దోమల నివారణ కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది, స్వయం సహాయక సంఘములు లీడర్లకు పొదుపు సభ్యులకు స్వచ్ఛత పారిశుధ్యం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ అధికారులతో పొదుపు సభ్యులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం అయినది. అదేవిధంగా క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పావతి, యు ఆర్ డి మాధవరెడ్డి ఎంఈఓ లు మల్లారెడ్డి హరికృష్ణ, పశు వైద్యులు డాక్టర్ రమేష్, పి ఆర్ ఏఈ సుధాకర్, ఏపిఎం ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి మండల వైస్ ఎంపీపీ పుష్పావతి గ్రామపంచాయతీ అధికారులు, సఫాయి మిత్రులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు, చెరువుకు నీరివ్వాలి

**మొదటి పేజీ తరువాయి**

అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం , వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఐఏబి చైర్ పర్సన్ మరియు జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం అధికారులు అంతా కాలవలపై తిరగాలన్నారు. క్షేత్రస్థాయిలో జేఈలు 100 శాతం, డిఈలు 50 శాతం, ఈఈలు 25 శాతం, ఎస్ఈలు 10 శాతం క్షేత్రస్థాయిలో అధికారులంతా పర్యటించి పరిశీలన చేయాలని, హెచ్.ఎల్.సి అధికారులతోపాటు మైనర్ ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. కాలవల పరిధిలో ప్రతి కిలోమీటర్ కు ఒక అధికారిని నియమించాలని, ఇందుకోసం అన్ని శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని, క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎటువంటి సమస్య వచ్చినా సంబంధిత అధికారే బాధ్యత వహించాలన్నారు. సింగనమల నియోజకవర్గంలోని మధ్య పెన్నార్ దక్షిణ కాలువ (ఎం.పీ.ఎస్.సి) పరిధిలో రెండు రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈనెల 23వ తేదీన కాలువకు నీరు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయని, వాటి పరిశీలనకు ఈనెల 22వ తేదీన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రానున్నారన్నారు. సాగునీటి సలహా మండలి సమావేశంలో ఈ ఏడాది హెచ్.ఎల్.సి కెనాల్ కు కేటాయించిన 26.368 టీఎంసీల నీటిలో మొదటి ప్రాధాన్యతగా 10 టీఎంసీల త్రాగునీటి అవసరాలకు కేటాయించడం జరిగింది. మిగిలిన 16.368 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు కేటాయించడం జరిగింది. తుంగభద్ర జలాశయానికి 22.7.2024న నీటిని విడుదల చేయగా, పెన్నా అహోబిలం సమతుల జలాశయం ( పీఏబీఆర్)కు 28.07.2024న నీటిని విడుదల చేయగా, మధ్య పెన్నార్ జలాశయం (ఎంపిఆర్)కు 30.07.24న నీటి విడుదల చేయగా, హై లెవెల్ మెయిన్ కెనల్ (హెచ్.ఎల్.ఎం.సి)కి, గుంతకల్లు ఉపకాలవ (జిబిసి)కి 10.08.2024న నీటి విడుదల చేశారు. మధ్య పెన్నార్ ఉత్తర కాలువ (ఎం.పీ.ఎస్.సి)కి 01.10.2024వ తేదీన, మధ్య పెన్నార్ దక్షిణ కాలువ (ఎం.పీ.ఎస్.సి)కి 23.09.2024వ తేదీన, తాడిపత్రి ఉప కాలువ (టి.బి.సి)కి 01.11.2024న చిత్రావతి సమతుల జలాశయం (సీ.బీ.ఆర్)కి 01.11.2024వ తేదీన, పీఏబీఆర్ కుడి కాలువకి 01.12.2024వ తేదీన నీటిని విడుదల చేసేందుకు ప్రతిపాదించి ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ కె.నాగరాజ, కన్వీనర్ మరియు హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ దేశేనాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డీవోలు వసంత బాబు, రాణి సుస్మిత, శ్రీనివాసులు రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆయా శాఖల ఈఈలు, డిఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ దిగుబడికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

## ఇంద్రావతిలో వేరుశనగ పంటను పరిశీలించిన ఏవో శుభకర్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులు వేరుశనగ లో అధిక దిగుబడి పొందేందుకు సస్య రక్షణ చర్యలు అనుసరించాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామ రైతులు సాగుచేసిన వేరుశనగ పంటను ఏవో శుభకర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శుభకర్ మాట్లాడుతూ వేరుశనగ సాగు చేసిన రైతులు 45 నుంచి 50 రోజుల మధ్యలో జిప్సం 200 కేజీలు ఒక ఎకరానికి చల్లుకుంటే కాయ బరువుతో పాటు అధిక దిగుబడికి అవకాశం ఉంటుందని సూచించారు. వేరుశనగ పంటలో ఆకు మచ్చ తెగులు ఉంటే హెక్సా కొనజోల్ ద్రావణాన్ని రెండు ఎంఎల్ లీటర్ నీటికి పిచ్చికారి చేసుకుంటే మేలన్నారు. దీంతో ఆకు ఆరోగ్యంగా ఉండి దిగుబడి మీద ప్రభావం చూపిస్తుందని అవగాహన కల్పించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 7800మంది రైతులు ఈ పంట నమోదు చేసుకున్నట్లు, ఇందులో కేవలం 5300 మంది రైతులు మాత్రమే ఈ కేవైసీ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఇంకా మిగిలిన 2600 మంది రైతులు ఈ కేవైసీ చేసుకోవాలని, కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉందని, నిర్ణీత సమయానికి ఈ కేవైసీ చేయించుకోవాలని గుర్తు చేశారు. ఖరీఫ్ రైతులు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఓటిపి లేదా తంబ్ ద్వారా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఈ కేవైసీ చేయించుకోని రైతులకు ప్రభుత్వం అందించే పంటల బీమా, పంట నష్టం పరిహారం పొందే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓ శ్యామల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ పై అధికారులతో సమీక్ష సమావేశం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం స్వర్ణాంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్ తయారు చేయడానికి జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు సమీక్ష సమావేశం నిర్వహించామని మండల ప్రత్యేక అధికారి షేక్‌సఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖ అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ పై ఆయాశాఖకు సంబంధించిన అధికారులతో చర్చించి శాఖల వారీగా అభివృద్ధి పనులకు యాక్షన్ ప్లాన్ తయారు చేసి జిల్లా పరిషత్ కార్యాలయానికి పంపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు పి మల్లారెడ్డి, హరికృష్ణ, ఈఓఆర్డి మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పావతి, పశువైద్యాధికారి రమేష్, ఏవో పృథ్వీ సాగర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ హర్షవర్ధన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, జేఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్ల తండాలో పోషకాహార మహోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భిణీలు, బాలింతలు కేవలం ఒకే రకమైన ఆహారాన్ని తీసుకుంటే పోషకాహార లోపం ఏర్పడి రక్తహీనతకు దారి తీస్తుందని, తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్డు లాంటివి భుజిస్తే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్వాడి సూపర్వైజర్ రబియాబి, ఏఎన్ఎం పద్మావతి తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాకెట్ల తాండ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా పోషకాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు శరీరానికి కావలసిన సంపూర్ణ పోషణ గురించి అవగాహన కల్పించారు. పసిపిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోతాయని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే రేషన్ కిట్టును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడి సిబ్బంది సంజమ్మ కేంద్రంలో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆరు నెలల చిన్నారికి అన్నప్రాసన చేయించి, అనంతరం గ్రామంలో పోషకాహార మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**SRF LTD, THE GALLERIA, DLF MAYUR VIHAR, UNIT NO. 236 & 237, 2ND FLOOR, MAYUR PLACE, NOIDA LINK ROAD, MAYUR VIHAR PHASE I EXTN, NEW DELHI, DELHI-110091.**
**CIN NO: L18101DL1970PLC005197**

నోటీసు : ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా ఈ క్రింది కంపెనీ యొక్క వాటా ధృవాకరణ పత్రాలు స్థానచలనం / పోయినట్లు నిరూపణకు రావడమైంది. మరియు వాటా దారుడుకి కింద వివరించిన విధంగా కంపెనీ నుండి నకలు వాటా ధృవీకరణపత్రాన్ని పొందడానికి అర్జీపెట్టుకున్నారు.

| SL.NO | FOLIO NUMBER | NAME OF THE SHARE HOLDER | CERTIFICATE NO. | DISTINCTIVE NOS. | NO OF SHARES |
|---|---|---|---|---|---|
| 1 | S0002336 | SUDHA CHAKRAVARTHI SRINIVASARATNAM | 144173 | 5802394 – 580411 | 18 |
| 2 | S0002336 | SUDHA CHAKRAVARTHI SRINIVASARATNAM | 976870 | 18599771 – 18599806 | 36 |
| 3 | S0002336 | SUDHA CHAKRAVARTHI SRINIVASARATNAM | 1129649 | 309885138-309885353 | 216 |

ప్రజానీకానికి ఇందు మూలంగా హెచ్చరించునది ఏమనగా పైన తెలిపిన వాటా ధృవీకరణ పత్రాలతో కొనుగోలు లేదా ఎటువంటి లావాదేవీలు జరపడం ప్రమాదం. ఈ సమాచారం అందుకున్న 15 రోజులలోగా ఏ వ్యక్తి(లు) ఎవరికైనా తెలిపిన వాటా దధృవాకరణ పత్రాలతో ఎటువంటి ఆరోపణలు ఉన్నా, అటువంటి ఆరోపణలను కంపెనీ యొక్క అధీకృతకార్యాలయము నందు పైన తెలిపిన చిరునామా నందు మీ ఆరోపణలను తెలుపవచ్చు. ఆ తరువాత ఎటువంటి ఆరోపణలను కూడా కంపెనీ పరిగణలోనికి తీసుకోదు మరియు నకలు వాటా ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తుంది.


దులీప్ ట్రోఫీ నిర్వహణపై సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

# ది లెజెండ్ మాంఛో!



మొదటి పేజీ తరువాయి

ప్రపంచంలోనే అత్యధిక ప్రాచుర్యం పొందిన ఫుట్బాల్, క్రికెట్, టెన్నిస్, హాకీ, సాఫ్ట్బాల్, కబడి మైదానాలను ఏర్పాటు చేసి క్రీడాకారులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఈ క్రీడలకు సంబంధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్ల నిర్వహణకు మాంఛో ఫెర్రర్ ఆయా క్రీడల బోర్డుల సభ్యులను పలుమార్లు సంప్రదించారు. ఈ క్రమంలోనే టెన్నిస్ లో దిగ్గజ ప్లేయర్ ను ఇక్కడికి రప్పించి వారితో అనంత క్రీడాకారులకు శిక్షణ ఇప్పించారు. జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించారు. అలాగే ఫుట్బాల్ పోటీలను జయప్రదం చేశారు. 17 రంజి క్రికెట్ మ్యాచ్లను నిర్వహించారు. ఈ క్రమంలోనే అనంత క్రీడా గ్రామం లోని మైదానాలను, సదుపాయాలను బీసీసీఐకి వివరించి దేశీయంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ నిర్వహణకు అనుమతులు తీసుకొచ్చి విజయవంతంగా నిర్వహిస్తూ మాంఛో అనుకున్నది సాధించారు. ఇదే క్రమంలో ఇటీవల నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాంఛో ఫెర్రర్ మాట్లాడుతూ అందరూ ఆర్డిటి క్రీడా గ్రామంగా సంబోధిస్తున్నారు. అనంత క్రీడాగ్రామంగా రాయాలని.. ఆర్ డి టి సంస్థకు కాదు అనంతపురానికి పేరు రావాలని మాంఛో పదేపదే చెప్పారు. అనంతపురం జిల్లాకు అంతర్జాతీయ ఖ్యాతి రావాలన్న ఆయన సంకల్పం వెనుక ఎంత సహృదయ భావన ఉందో స్పష్టమవుతోంది.

## సక్సెస్ ఈజ్ ఏ జర్నీ.. "మేజర్ న్యూస్"తో మాంఛో ఫెర్రర్

దులీప్ ట్రోఫీ విజయవంతంగా నిర్వహిస్తుండడం పట్ల మాంఛో ఫెర్రర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన "మేజర్ న్యూస్" తో ఆయన మాట్లాడారు. ఇంతటి ప్రతిష్టాత్మక ట్రోఫీ విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, అయితే సక్సెస్ అన్నది జర్నీ లాంటిది అన్నారు. తదుపరి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా అడుగులు వేస్తామని.. ఈ టోర్నీ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. బీసీసీఐ, ఏసీఏ, ఏ డి సి ఏ అందించిన సహకారం మరువలేనిదని మాంఛో ఫెర్రర్ "నేటి దినపత్రిక సూర్య" ప్రతినిధుల వద్ద పేర్కొన్నారు.


మొదటి రంజి మ్యాచ్ నిర్వహణకు పిచ్ సిద్ధం చేయిస్తున్న మాంఛో ఫెర్రర్



## అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులకు సదుపాయాల పట్ల బీసీసీఐ హర్షం..

దేశీయంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీ నిర్వహణ బాధ్యతలను అనంత క్రీడా గ్రామానికి ఇచ్చేముందు ఉన్న అపోహలన్నీ తొలగిపోయాయి. ఈ మైదానాల్లోని పిచ్, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో కల్పిస్తున్న సదుపాయాల పట్ల బీసీసీఐ సంతృప్తి తో పాటు హర్షం వ్యక్తం చేయడం విశేషం.



## దులీప్ ట్రోఫీ నిర్వహణతో 150 దేశాల్లో మార్మోగిన అనంత పేరు..

ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ కృషితో అనంత క్రీడా గ్రామంలో నిర్వహించిన దులీప్ ట్రోఫీ ద్వారా 150 దేశాల్లో అనంత పేరు మార్మోగింది. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న పలువురు క్రికెటర్లు ఈ ట్రోఫీలో ఆడుతుండడంతో 70 లక్షలకు పైగా వీవర్ షిప్ తో ముందుకెళ్లింది. ఇన్ని దేశాల్లో అనంతపురం కు ప్రాచుర్యం లభించింది అంటే అది ఆర్డిటి మాంఛో ఫెర్రర్ కృషి ఫలితమే అనడంలో సందేహం లేదు.

## పర్ఫెక్ట్ టెస్ట్ వికెట్ అంటూ శ్రేయాస్ అయ్యర్ అభిప్రాయం

అనంత క్రీడ మైదానం పర్ఫెక్ట్ టెస్ట్ వికెట్ అని అభిప్రాయపడ్డారు. ఇక్కడి వికెట్ ఫాస్ట్ బౌలర్లకు, స్పిన్నర్లకు చక్కగా అనుకూలిస్తోంది. టెస్ట్ మ్యాచ్ లు ఆడేందుకు ఈ వికెట్ ఎంతో బాగుంటుందని శ్రేయాస్ అయ్యర్ పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా మోడల్ పిచ్ అంటూ మాజీ క్రికెటర్ చేతన్ శర్మ ప్రశంస..

అనంత క్రీడా గ్రామం ప్రధాన మైదానంలో ఆస్ట్రేలియా మోడల్ పిచ్ అంటూ మాజీ క్రికెటర్ చేతన్ శర్మ ప్రశంసించారు. మ్యాచ్ నిర్వహణ ముందు ఆయన పిచ్ను పరిశీలించి చాలా చక్కటి పిచ్ ఏర్పాటు చేశారని, ఈ మోడల్ పిచ్ లు ఆస్ట్రేలియా మైదానాల్లో కనిపిస్తాయని మీడియా ముఖంగా పేర్కొనడం విశేషం.

---

## కాసులు కురిపిస్తేనే వైద్యం... లేదంటే శూన్యం..

- గుంతకల్లులోని కొందరు వైద్యుల నిర్వాకం
- ఆర్టీ గుప్తా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో పసి ప్రాణం బలి
- 8రోజులపాటు వైద్యం అందించి చేతులెత్తేసిన వైద్యులు
- మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలిస్తుండగా ఆక్సిజన్ అందక పసి బాలుడు మృతి
- బాలుడి మృతదేహంతో ఆసుపత్రి ఎదుట బుధవారం ధర్నా
- చివరికి పసి ప్రాణం ఖరీదు రూ.ఐదు లక్షలకే



గుంతకల్లులోనే ఆర్టీ గుప్తా ఆసుపత్రి


చనిపోయిన బాలుడు


గుండెలు పగిలేలా రోదిస్తున్న బాలుడి తల్లి

**గుంతకల్లు అర్బన్ మేజర్ న్యూస్** : కుల మతము అని తేడా లేకుండా దేవుడి తర్వాత చేతులెత్తి మొక్కాలనిపించేది కేవలం వైద్యులకు మాత్రమే. ఎంతోమంది వైద్యులు ఎన్నో ప్రాణాలను బతికించి ఎంతో పేరు గాంచిన వైద్యులు ఉన్నారు. కానీ కొందరు వైద్యులు అయితే కాసులకు కక్కుర్తి పడిన ఎన్నో కాసులు వారి ముందు పోసినా నిండు నిర్లక్ష్యంతో సరైన వైద్యం అందించడం లేదు. ఇలాంటి సంఘటనలు గుంతకల్లులో అప్పుడప్పుడు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని రోజుల కిందట గుత్తి రోడ్డులోనే ఒక ఆసుపత్రిలో కూడా ఇలాగే సరైనవైద్యం అందించక ఒక వ్యక్తి ప్రాణాలు తీశారు. ఆయనకు నష్టపరిహారం కింద నగదును కూడా చెల్లించారు. అదే తీరుగా బాలుడి ప్రాణాలు తీసి ఐదు లక్షలకు తల్లిదండ్రులను ఒప్పించారు.

### పూర్తి వివరాల్లోకి వెళ్తే...

గుంతకల్ మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన షఫీ, జాస్మిన్ దంపతుల ఏకైక కుమారుడు ఇంతియాజ్ అలీ ఒక సంవత్సరం. పుట్టినప్పటి నుంచి ఇంట్లో చిన్నపాటి నవ్వులు అమాయకపు చూపులు చూస్తూ ఎంతో మందిని ముచ్చటించిన బాలుడి నవ్వులు ఎక్కువ కాలం ఉండలేకపోయింది. బాలుడికి పది రోజులుగా జ్వరం రావడంతో గుంతకల్లు పట్టణంలోనే ఆర్ టి గుప్తా ఆసుపత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలోనే వైద్యులు బాలుడికి వైద్యం చేస్తూ బాగానే ఉందంటూ ఎనిమిది రోజులపాటు వైద్యం అందించారు. జ్వరంతోపాటుగా బాలుడికి లివర్ పక్కన చిన్న నీటి బుడగ మాదిరిగా ఉందని చెప్పారు. బుధవారం ఉదయం తెల్లవారుజామున బాలుడికి తీవ్ర జరం ఉందని వెంటనే మెరుగైన వైద్యం కోసం కర్నూలు కి వెళ్లాలని వైద్యులు చెప్పారు. దాంతో భయభ్రాంతులకు గురైన తల్లిదండ్రులు బంధువులు ఇన్ని రోజులు పెట్టుకొని ఇప్పుడు ఎలాగో చెప్తారు సార్ అని ప్రశ్నించాగా లేదు మీరు తప్పకుండ వెళ్లాలని తమకు తెలిసినటువంటి అంబులెన్స్ను పిలిపించి అంబులెన్స్ కండిషన్లో ఉందా లేదా అందులో సరైన సదుపాయాలు ఉన్నాయా లేదా అని పరిశీలించకుండానే అందులో పంపించారు. అంబులెన్స్ లో వెళ్తుండగా ప్యాపిలి దగ్గర ఆక్సిజన్ తక్కువై బాలుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బాలు డిని దగ్గరలోనే డోన్ లోనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు ఆక్సిజన్ అందక బాలుడు చనిపోయినట్లు నిర్ధారించి సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. దాంతో బాలుడు తల్లిదండ్రులు బాలుడని తీసుకొని ఆసుపత్రి వద్దకు పిలుచుకొని వచ్చి ఆసుపత్రి ఎదుట 100 మందికి పైగా ధర్నా చేశారు. చావు కేకలతో ఏడుపులతో అంత మంది ధర్నా చేస్తున్న వైద్యులు మాత్రం ఎలాంటి కనికరం లేకుండా బయటకు రాకుండా లోపలే ఉన్నారు. విషయం తెలుసుకున్న కొందరు బంధువులు నాయకులు వచ్చి వైద్యులతో మాట్లాడి తల్లిదండ్రులను ఒప్పించి కొంత నగదును వారికి ఇప్పించేలా ఒప్పందం కుదుర్చుకొని ధర్నాను విరమింప చేసుకొని వెనక్కి పంపించారు.

### అంబులెన్స్ ఓనర్ బెదిరింపులు

చనిపోయిన బాలుడిని గుంతకల్లోకి పిలుచుకొని వస్తుండగా విషయం తెలుసుకున్న అంబులెన్స్ ఓనర్ గుంతకల్లు నుంచి కొందరి వ్యక్తులను పిలుచుకొని వెళ్లి అంబులెన్స్ నిలబెట్టి బాలుడు తల్లిదండ్రులను జరిగిన విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని నేనంటే ఎవరనుకున్నారు, నా వెనక చాలామంది ఉన్నారు. నన్ను వైద్యులే పంపించారంటూ బెదిరించాడు. వారు భయభ్రాంతులకు గురవుతూ బాధను తట్టుకోలేక అలాగే ఆసుపత్రి వద్దకు వచ్చారు.

### పసి ప్రాణం పోయినా షోకాజ్ నోటీసులేనా..?

అల్లారు ముద్దుగా చూసుకున్న బాలుడు వైద్యుల నిర్లక్ష్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న డిఎంహెచ్వో బుధవారం సాయంత్రం వచ్చి ఆసుపత్రి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు మాకేం సంబంధం లేదంటూ అంతా అంబులెన్స్ వాళ్ళ నిర్లక్ష్యం వల్లే జరిగిందంటూ లిఖితపూర్వకంగా ఇచ్చినట్లు సమాచారం. పూర్తిగా విషయం తెలియని పై అధికారులు కేవలం షోకాజ్ నోటీసులు మాత్రమే ఇచ్చి సరి పెట్టుకున్నారు. ప్రాణం పోయినా షోకాజ్ నోటీసు లేనా? ఎలాంటి చర్యలు తీసుకోరా ?అంటూ గుంతకల్లు ప్రజలు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నారు.

## 21న జీ తెలుగు తారల సందడి

### – వేదికగా మారనున్న గుంతకల్ రైల్వే గ్రౌండ్




అనంతపురం, మేజర్ న్యూస్ : మెగా ఈవెంట్ పేరుతో జీ తెలుగు తారలు అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజ వర్గం, గుంతకల్లు నగరంలోని రైల్వే గ్రౌండ్‌లో సందడి చేయనున్నారు. మహా రాణి వర్సెస్ మెగా జగత్ రాత్రి పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, ప్రవేశం పూర్తిగా ఉచితమని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పలు సీరియల్స్ కు చెందిన నటులు, నటిమణులు హాజరై స్థానిక ప్రజలను అలరించబోతున్నారు. ఈ ఈవెంట్ సెప్టెంబర్ 21, శనివారం సాయంత్రం 5:30 గంటల నుండి ప్రారంభ మవుతుందని తెలియజేశారు.

## గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### – అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని అనంతపురం అర్బన్ పరిధిలో ఉన్న ఎర్నాల కొట్టాల లో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ సిడిపిఓ లలితమ్మ, సూపర్వైజర్ విష్ణువర్ధిని లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టిక ఆహార విలువల గురించి వారికి తెలియజేశారు. గర్భిణీగా ఉన్నప్పుడు తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. వీటికి సంబంధించి అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టిక ఆహారంతో పాటు అదనపు ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. పౌష్టిక ఆహారం లభించే వివిధ రకాల ఆహార వివరాల గురించి వారికి అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహార మాసోత్సవాలను అత్యంత వైభవంగా అర్బన్ పరిధిలో నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. పౌష్టిక ఆహార లోపం వల్ల ఎదురయ్యే అనేక ఇబ్బందుల గురించి వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పోషక విలువలో కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నుంచి బయటపడవచ్చని అనంతపురం రూరల్ సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. అనంతపురం రూరల్ -5 సెక్టార్ పరిధిలోని ఏ నారాయణపురం పంచాయతీ రాయల్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ గర్భం దాల్చిన అంటే మూడవ నెల నుంచే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ, అంగన్వాడి కార్యకర్తలు రేణుక, సుజాత, ఎమ్మెస్కె నజ్మా, సచివాలయ సిబ్బంది అల్లిపీరా పాల్గొన్నారు.

## రూరల్ డిఎస్పీని కలసిన మరూరు గ్రామస్థులు



అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్ : అనంతపురము రూరల్ డిఎస్పీగా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వ ర్లను రాప్తాడు మండలం మారూరు గ్రామ ప్రజలు గురువారం పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మారూరు చిన్నకదరయ్య స్వామి ఆలయ పూజారి చిన్న కదరయ్య,పూజారి పెద్ద కదరయ్య,పూజారి చెన్నకేశవులు, నల్లప్ప,నారాయణస్వామిలు డిఎస్పీతో మాట్లాడుతూ మరూరు చిన్న కదరయ్య స్వామి గుడి కిభక్తాదులు కానుకల రూపంలో వేసిన హుండీలో వేసిన రూ.80 లక్షల నగదును కమిటీ పేరుతో కొంతమంది మామిళ్ళపల్లి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో తమ సొంత అకౌంట్లలో జమ చేసుకున్నారన్నారు. హుండీల డబ్బును దేవాలయం అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా చొరవ చూపాలని కోరారు. ఇటీవల మారూరు గ్రామానికి గంజి నరేష్, నాగరాజు, వంశీకృష్ణలు అన్నదానంను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు చేశారని, వాటిపై కూడా విచారణ జరిపించాలని డిఎస్పీని వారు కోరారు.

# బుక్కపట్నం, మారాల రిజర్వాయర్‌కు కృష్ణా జలాలతో నింపుతాం..

### – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నం, మారాల రిజర్వాయర్ కు కృష్ణా జలాలతో నింపి రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు.బుక్క పట్నం లోనీ రైతు సేవా కేంద్రంలో గురువారం మండల వ్యవసాయ అధికారి సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా 10 కేజీల విత్తన కిట్ లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వర్షాభావం ప్రాంతమైన సత్యసా యి జిల్లాకు బెట్టను తట్టుకునే వంగడాలను తీసుకొచ్చేలా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులకు సూచించారు. బుక్క పట్నం మండలం కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో సుమారు 680 క్వింటాళ్ల ఉలవలు 80 శాతం రాయితీ తో మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ విత్తనాలు 8371ఎకరాల్లో సుమారు 6 వేల మంది రైతులకు వీటిని అందించనున్నట్లు తెలిపారు. ఒకొక్క రైతుకు ఎకరాకు 10 కేజీల వరకు ఉలవలు మంజూరు చేస్తామని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని గుర్తు చేశారు. వ్యవసాయ సంయుక్త సంచాలకులు సుబ్బారావు మాట్లాడు తూ, జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో జిల్లాలో లక్ష ఎకరాలకు కాను 53 శాతం మంది మాత్రమే పంట సాగుచేసినట్లు తెలిపారు. ఆగస్టు మాసం దాటిన తర్వాత వర్షాభావ పరిస్థితుల్లో ప్రభుత్వం 80 శాతం రాయితీ తో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ స్వయం ప్రభ ,ఎంపిడిఓ శ్రీనివాసులు ,సర్పంచ్ ,టీడీపీ, జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ టిడిపి నాయకులు రామకోటి ఆదినారాయణ మండల కన్వీనర్ మల్లీ రెడ్డి సయ్యద్ బాషా వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం : డిఎం హెచ్ఓ




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి. దేవి అధ్యక్షతన జిల్లా లో ఉన్న అన్ని స్థాయిల అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్‌ల గైనకాలజిస్టులు రేడియాలజిస్టుల ప్రభుత్వ , ప్రైవేట్ ఆస్పత్రి వారికి , జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ , జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రయిడ్ అథారిటీ, డివిజనల్ సాయి మల్టీ మెంబర్ అఫ్ ఆపరేటర్ అథారిటీ అడ్వైజ్ కమిటీ మెంబర్స్ అనంతపురం , గుంతకల్, కళ్యాణదుర్గం వారికి జిల్లాలో ని ఆరోగ్య విద్యా బోధకులకు అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాల్ నందు చట్టం అమలు పై అవగాహన కార్యక్రమ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓరియంటేషన్ కార్యక్రమం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దేవి మాట్లాడుతూ ఏ స్కాన్ సెంటర్ డాక్టర్ కూడ గర్భిణీ స్త్రీ స్కానింగ్ కు వచ్చి నప్పుడు లింగ నిర్ధారణ చేయ కూడదని ,పిసిపి యన్‌డిటి చట్టం ప్రకారం నడుచుకోవాలని. ,అన్ని స్కానింగ్ సెంటర్లో స్కాన్ చేసిన వివరాలు అన్నింటిని కచ్చితంగా ప్రతిరోజు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని . ఆస్పత్రిలో స్కానింగ్ చేసే ప్రతి గర్భవతి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ప్రతిరోజు గూగుల్ షీట్ అప్డేట్ చేయాలని తెలియజేశారు. మూడు నెలల ముందుగానే రెన్యువల్ ప్రాసెస్ చేయించుకోవాలని, ఆసుపత్రి నందు ఎం టి పీ చేయాలంటే కచ్చితంగా ఎం టి పి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జిల్లా కార్యాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. జిల్లా కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ ఆఫీసర్ డాక్టర్ పాల్ రవికుమార్ గారు మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పులు ( జననాలు )జరిగినవి అన్ని మున్సిపాలిటీ వారికి తప్పకుండా తెలియజేయాలని చెప్పారు. మమ్మద్ రఫీ మాట్లాడుతూ హెచ్ ఎం ఐ ఎస్ ఆన్లైన్లో రిపోర్టు తప్పకుండా ప్రతి పంపించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుజాత ,డాక్టర్ యుగంధర్ ,డాక్టర్ రవి శంకర్ డాక్టర్ నారాయణస్వామి ,డి యం ఓ ,ఓబులు , ఎస్ ఓ. మహమ్మద్ రఫీ ,డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెఛ్ ఈ ఓ గంగాధర్ ,లీగల్ అడ్వైజర్ ఆశారాని ,ఐసిడిఎస్ లీగల్ అడ్వైజర్ ,డెమో టీం పాల్గొన్నారు.

## మేయర్ వసీంను కలిసిన నూతన కమిషనర్ నాగరాజు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం ను నూతన కమిషనర్ నాగరాజు మర్యా దపూర్వకంగా కలిశారు. గురువారం అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్లో నూతన కమిషనర్ నాగరాజు మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అనంతపురం నగరం అభివృ ద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అనంతపురం నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, పలు అభివృద్ధి పనుల ను వేగంగా పూర్తి చేయాలని మేయర్ కమిషనర్ కు సూచించారు.



నగరం అభివృద్ధి కోసం పాలక వర్గం అన్ని విధా ల సహకారం అందిస్తుం దన్నారు.

## రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్:మండలంలోని రైతులు ప్రత్యామ్నా య పంటలు సాగు చేసుకునేందుకు విత్తనాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు అధికా రులు తెలిపారు. మండల కేంద్రమైన నల్లమాడ పంచా యతీ పరిధిలోని సచివాలయం మూడు నందు ప్రత్యామ్నాయ పంటకు సంబంధించి ఉలవలు, సజ్జలు, రాగులు, కొర్ర లను వ్యవసాయ అధికారిని సుమతి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సునీత భాయి, గ్రామ సర్పంచ్ భారతి, తెలుగుదేశం పార్టీ నాయ కులు, నాయకురాలు హాజరై విత్తన పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, బుట్టి నాగభూ షణంనాయుడు, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ డైరెక్టర్ నరసిం హులు, రైతు సేవా కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పవర్‌లూమ్స్ నుంచి చేనేత పరిశ్రమను కాపాడండి

**-ఆర్డీఓ కార్యాలయం ఎదుట**
**చేనేత కార్మికసంఘం ఆధ్వర్యంలో నిరసన**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ఫవర్ లూమ్స్ నుండి చేనేత పరిశ్రమను కాపాడాలని చేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ము సుగు మధులు పేర్కొన్నారు. ఈ మేరకు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత నాయకులు, కార్మికులు గురువారం ఆర్టీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.... దర్మవరం పట్టణంలో చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని ఉల్లంఘించి విచ్చలవిడిగా పవర్లూమ్స్ పట్టుచీరలు తయారు చేస్తున్నారని, కానీ రిజర్వేషన్చట్టాన్ని కాపాడాల్సిన ఎన్ఫోర్స్మెంట్‌అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి చేనేత కార్మికుల కష్టానికి శాపంగా మారుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో చేనేత కార్మికులు గిట్టుబాటుధరలు లేక పెరిగిన ధరలతో కుటుంబాన్ని పోషించుకోలేక పురుగులమందు తాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్యలన్నీ కూడా జౌళిశాఖ ఎన్ఫోర్స్మెంట్ నిఘ వైఫలమ్యే అన్నారు. ధర్మవరం సమీపంలో ఒకే బిల్డింగ్ లో 100 నుంచి 200 వరకు పవర్లూమ్స్ మగ్గాలను నడుపుతున్నారన్నారంటే సంబంధిత అధికార యంత్రాంగం ఎతవరకువైలేషన్ జరగకుండా అడ్డుకుంటున్నారన్నది అర్ధమవుతుందన్నారు. చేనేత బకాసులను వదిలేసి ఒకటి రెండు పవర్ లూమ్స్ మగ్గాలపై దాడులు నిర్వహించి తూతూమంత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈ నెల 25న బత్తలపల్లి మండలం వేల్పుమడగు వద్ద ఉన్న జేఆర్ సిల్క్ ప్యాక్టరీని ముట్టడిస్తామన్నారు. అనంతరం ఆర్టీఓ వెంకటశివ రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. జేఆర్ సిల్క్ ప్రైవేటు లిమిటెడ్ పై చర్యలు తీసుకోవాలని వారు ఆర్డీఓకు విన్నవించారు. స్పందించిన ఆర్డీఓ తప్పకుండా ఎన్ఫోర్సమెంట్ అధికారులను ధర్మవరంపిలిపించి వారితో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నిరసనలో చేనేత కార్మికసంఘం నాయకులు వెంకటస్వామి, రవికుమార్, రమణ, చెన్నంపల్లి శ్రీనివాసులు, చట్టారవి, శ్రీదర్, చట్టా గంగాదర్, సురేశ్, బాలరంగయ్య పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన పాలసముద్రం టీడీపీ నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు రవీంద్ర నాయక్ పొప్పనపల్లి తాండా గ్రామ వాసి గత కొన్ని రోజుల క్రితం పాలసముద్రం హైవే ప్రక్కన గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్ళిపోయింది. ఆ ప్రమాదంలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వ్యక్తికి మరియు వారి కుటుంబానికి హిందూపురం పార్లమెంటు సభ్యుడు బికే పార్థసారథి పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బిసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు రవీంద్ర నాయక్‌కు ఆర్థిక సహాయం రూ.10,500లు కుటుంబ పోషణకు నిత్యావసర సరుకులను పాలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన శివశంకర్ నాయక్ నెల రోజుల క్రితం గుమ్మయ్యగారిపల్లి దగ్గర రాత్రి సమయంలో బైక్ అదుపుతప్పి పడ్డారన్న సమాచారం మేరకు వారిని కూడా పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లాల చెరువుచంద్ర (టీడీపీ రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్) మనోహర్, జయచంద్ర రెడ్డి, గంగాధర్, ఇర్షాద్, వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజినేయులు, పరమేష్ నాయక్, శంకర్ నాయక్, రామస్వామి నాయక్, కాటేపల్లి అంజి, మల్లి, ఉదయ్, శంకర్ పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికే అన్నాక్యాంటీన్లు

**-జగన్ హయాంలో నిర్వీర్యం**
**-అన్నాక్యాంటీన్ల ప్రారంభోత్సవంలో మంత్రిసత్యకుమార్, పరిటాలశ్రీరామ్, చిలకం**





**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికే చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్నా క్యాంటీన్లను తిరిగి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి, ఎల్పీ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన రెండు అన్నాక్యాంటీన్లను నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శిచిలకం మధుసూదన్ రెడ్డి లతోకలిసి పేదల సమక్షంలో ప్రారంబించారు. అనంతరం స్థానికులతో కలిసి అక్కడ ఏర్పాటుచేసిన భోజనాన్ని ఆరగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... గత టిడిపి ప్రభుత్వ హయాములో కడుపునిండా భోజనాన్ని కల్పించాలన్న మంచి ఆశయంతో 5 రూపాయలకే అన్నా క్యాంటీన్లో ఏర్పాటు చేయడమైనది. వైసిపి వచ్చిన తరువాత వైయస్ జగన్ పేదల నోట్లో మట్టి కొట్టి అన్నా క్యాంటీన్లను తొలగించడమే కాకుండా ఆ నిర్మాణాలను కూడా పూర్తిగా బ్రష్టు పట్టించారు. తిరిగి ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 రూపాయలకే ఆహారం ఏర్పాటుచేసి ఘనత చంద్ర బాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ..వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తొలగించడం దుర్మార్గం అన్నారు. అవసరమైతే వారి ఇంటి పేరుతో నడిపి ఉంటే రాష్ట్ర ప్రజలంతా హర్షించే వారన్నారు. జగన్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల ఆకలితో అలమటిస్తున్న పేదలను దృష్టిలో ఉంచుకొని టిడిపి శ్రేణులు తమ సొంత ఖర్చులతో అన్నా క్యాంటీన్ ల తరహాలో పేదలకు ఉచితంగా అన్నదానం చేశారన్నారు. చిలకం మాట్లాడుతూ... తమిళనాడు రాష్ట్రంలో గత అన్న డీఎంకే ప్రభుత్వం అమ్మా క్యాంటీన్లు ప్రవేశపెట్టిన తరువాత వచ్చిన డీఎంకే ప్రభుత్వం అదే పేరుతో ప్రస్తుత సీఎం స్టాలిన్ కొనసాగించడం ఆయన రాజకీయ చాతుర్యానికి నిదర్శనమన్నారు. అయితే ఇక్కడ మాత్రం నరరూప రాక్షసుడు జగన్ పేద ప్రజలపై తమ రాక్షసత్వాన్ని ప్రదర్శించి అన్నా క్యాంటీన్లను పూర్తిగా నిర్మూలించారన్నారు. ఆ పేద గోడు తగిలే ఎన్నికలలో ఘోర పరాజయం పొందాలని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటిమయ్య, ఎన్ నరేంద్ర చౌదరి, చింతలపల్లి మహేష్ చౌదరి, పరిశే సుధాకర్, సంద రాఘవ, మద్దిలేటి, పురుషోత్తం గౌడ్, భీమినేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది, బొట్టు కిష్ట, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, బోర్వెల్ మారుతీ రెడ్డి, జింకల రాజన్న, బిజెపి నాయకులు హరీష్, సాకే ఓబులేసు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను బోధిస్తాం.. సంస్కారవంతులుగా తీర్చి దిద్దుతాం

**- కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విలువలతో బోధిస్తాం సంస్కారవంతులుగా తీర్చిదిద్దుతాం అని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులకు, విద్యార్థి దశలోనే తెలుసుకొని ఆచరిం చదగిన విషయాలు మీ సొంతమటలలో తెలపండి అనే అంశం మీద వ్యాసరచన పోటీలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్తినులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రథమ బహుమతి శిరీష బాయి, ద్వితీయ బహుమతి రమానా ఫిరదోస్, తృతీయ బహుమతి హరిణి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి కాంత రెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్ మొమెంటో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు పెద్దన్న, మానవతా సంస్థ ఛైర్మెన్ తల్లం నారాయణ మూర్తి, అధ్యక్షులు చిన్నప్ప, ఉపాధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి మంజునాథ్, ఉపకార్యదర్శి రామకృష్ణ, అకాడమిక డైరెక్టర్స్ రామకృష్ణ, సాయిప్రసాద్, డైరె క్టర్లు మనోహర్ గుప్తా, జగ్గా నాగరాజు, సభ్యులు నాగభూషణం, హరినాథ్ పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**- ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మంచి క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇస్తుందని ప్రభుత్వ బాలుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థుల చదువు, తీరు తెన్నులు, ప్రవర్తన నియమావళి గురించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. చదువులో పట్టుదల శ్రద్ధ వహిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లల పట్ల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యా పకులు చూపుతున్న చోరువ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫ్రీజర్ బాక్స్ ఉచిత సేవలు

**- శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు వీరనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పలు రకాలుగా వివిధ సేవలను అందిస్తూ పేద ప్రజలకు విశేష సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగానే ఆలయ కమిటీ అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, డైరెక్టర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని ఓ రెండు రోజులు పెట్టుకునేందుకు ఫ్రీజర్ బాక్స్ అవసరం ఎంతో ఉంది అని, ఈ ఫ్రీజర్ బాక్స్ కొరకు పేదలు .తమ కుటుంబంలో మరణిస్తే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని షిరిడి సాయిబాబా కమిటీ వారు గుర్తించి, బాబా గుడిలో మూడు ఫ్రీజర్ బాక్సులను సిద్ధం చేశామని, ఈ ఫ్రీజర్ బాక్సను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కేవలం రవాణా ఖర్చు మాత్రమే సంబంధిత వ్యక్తి పెట్టుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏ కుటుంబంలోనైనా వ్యక్తి చనిపోతే ఫ్రీజర్ బాక్స్ కొరకు సెల్ నెంబర్ 9985265364కు గాని 9493435310 సంప్రదించాలని తెలిపారు.

# ఖాళీ స్థలాల యజమానులకు అధికారుల హెచ్చరిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గల ఖాళీ స్థలాల యజమానులకు పంచాయతీ కార్యదర్శి రామాం జనేయులు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం సప్తగిరి కాలనీలలో స్థలాలను ఆయన పరిశీలించారు. సొంత స్థలం ఉండి దానిని పట్టించు కోకుండా వదిలేసిన యజ మానులు 4రోజులలో వారి వారి స్థలాలలో గల ముళ్ల కంప చెట్లు, చెత్త చెదారం తొలగించాలని హెచ్చరించారు. ఈ చెత్త వల్ల దోమలు ప్రబలి డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ జ్వరాలతో పాటు విషపూరిత పాములు పురుగులు వస్తాయని మన పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మన ఆరోగ్యం మన గ్రామాన్ని మనమే కాపాడుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కనుక స్థల యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో వారి స్థలంలో పంచాయతీ బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు జరుగకుండా అనుమతులు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర, టౌన్ అధ్యక్షులు సూరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు..

### - డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా



పుట్టపర్తి మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని శ్రీ సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనయతుల్లా పేర్కొన్నారు. గురువారం ఆయన పుట్టపర్తిలో మాట్లాడుతూ 140 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీపై అభండాలు వేయడం సమంజసం గా లేదన్నారు. బిజెపి నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం రాహుల్ గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసిందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటా సత్యం పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. బిజెపి నేతలు గత పది సంవత్సరాల కాలంలో చెప్పుకోవడానికి ఒక ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బిజెపి నేతలపై ఫిర్యాదు చేశారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు



తలుపుల, మేజర్ న్యూస్: గర్భిణీలు, బాలింతల పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వై జర్ నిహారిక పేర్కొ న్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దన్నవారిపల్లి గ్రామం నందు ఐసిడి ఎస్ సూపర్వైజర్ నిహారిక ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మంచి మెరుగైన ఆరోగ్యంగా చేకూరుతుందని, పుట్టబోయే బిడ్డ ఎటువంటి అనారోగ్యాలు లేకుండా ఆరోగ్యంగా ఉం టారని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసు కోవాలని గర్భివతులు, బాలింతలకు సూచించారు. పౌష్టిక ఆహారంతోనే రక్తహీనత మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత తలెత్తకుండా ఉండేందుకు ఆహారంలో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణి ఆరు సంవత్సరాల వరకు పిల్లలకు సంరక్షణ ప్రభుత్వమే బాధ్య తగా తీసుకుంటుందన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కాంతమ్మ, పుష్పాంజలి, విజయలక్ష్మి, మంజుల,అనిత, పెద్దక్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఎంల్ హెచ్ పి షహనాజ్ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఇది మంచి ప్రభుత్వం"పై సచివాలయ కార్యదర్శులకు అవగాహన



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై వివరించి స్టిక్కర్ అంటించాలని ఎంపీడీవో అంజినప్ప పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయ కార్యదర్శులతో ఎంపీడీవో అంజి నప్ప సమావేశం నిర్వహిం చారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 20 నుంచి 26వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో సచివాలయం పరిధి లో ఎమ్మెల్యే, ఎంపీ లు పాల్గొంటారని వారికి వివరించారు. ప్రజా ప్రతినిధులు హాజరుకానున్న ఈ కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించడంతోపాటు స్టిక్కర్ వేయడం కరపత్రాలు అందిం చడం చేయాలని సూచించారు. ప్రభుత్వం రానున్న రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమం సైతం వివరించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్య దర్శులకు సూచించారు. కార్యక్రమంలో కార్యా లయ అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి "మంచి ప్రభుత్వం" కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నేటి నుండి ఒక వారం రోజులు పాటు మండల పరిధిలోని అన్నీ గ్రామాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిని సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రగతి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుందని ఎంపీడీవో శకుంతల తెలిపారు. మండ ల వ్యాప్తంగా కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయ కులు, సచివాలయ కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయాలని ఎంపిడిఓ శకుంతల కోరారు.

## ఉపాధి హామీపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**తనకల్లు, మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ, ప్రజా వేదిక కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహిం చారు. ఈ ప్రజావేది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడి విజయేంద్ర ప్రసాద్ విచ్చేశారు. ఈ సంద ర్భంగా అధికారులు వివరిస్తూ మండలంలో 2023- 24 ఆర్థిక సంవత్సరంలో 358 ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్ట డం జరిగిందని, ఇందు లో మొత్తం కూలీలకు 40,29,92,70 రూపాయలు ఖర్చు చేయడం జరిగింద న్నారు. మెటీరియల్ రూపంలో 14, 21,308రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీరాజ్ ద్వారా 31 వర్కులు 44,38,53, 50 రూపాయలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. జరిగిన పనుల్లో జరిగిందని, 58,222 జరిగింది రూపాయలు రికవరీ కి ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వైవి



కౌసల్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ బాబు, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ రమణారెడ్డి, సాట్ డైరెక్టర్ కోనయ్య,ఎస్ ఆర్ పి తిరుమలేష్, శివారెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరమణ, ఏపీవో మరియమ్మ, సచివా లయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బం ది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నల్లమాడ, మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా చెన్నె కొత్తపల్లి మండలంలోని గంగి నేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి రామ్మోహన్ పై అదే గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త, మామ రాజు, పకీరప్పలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు రామ్మో హన్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. విధి నిర్వ హణలో ఇరు పార్టీల వారికి బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నా కొంతమంది స్వార్థ స్వలాభాల కోసం ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం సరియైన చర్య కాదన్నారు. అందులో భాగంగానే పంచాయతీ కార్యదర్శి రాముపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారుల కార్యా లయంలో డిఎల్పి ఓ కు, జిల్లా ఎస్పీకి ఫిర్యా దు చేసినట్లు ఆయన తెలిపారు. విధి నిర్వ హణలో భాగంగా సర్పంచులను బిల్లుల కు సంబంధించిన ఫోటోలను అడగడం సెక్రటరీ తప్పని అది గుర్తు ఎరుగకుండా సర్పంచ్ మామ భర్త దాడి చేయడం సరియైన సంఘటన కాదన్నారు ఇప్ప టికైనా ఉన్నతాధి కారులు స్పందించి రాము పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. లేనిపక్షం లో జిల్లావ్యాప్తంగా పంచాయతీ కార్య దర్శుల ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తూ పెన్డౌన్ సమ్మె చేయడానికి



వెను కాడబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు రాకుండా చరల చేపట్టాలని వారి డిమాండ్ అదేవిధంగా అడిషనల్ ఎస్పీకి డిఎల్పిఓకు వినతి పత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ట్రెజరర్ జయపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గోపాల్ రెడ్డి, నల్లమాడ మండలం పంచాయతీ కార్యదర్శులు సూర్య చంద్రారెడ్డి, త్రివేణి, చెన్నె కొత్తపల్లి శిరీష గోపి, చక్రి, హనుమంత్ రెడ్డి, బేగ్, భాస్కర, సీనా, శంకర, ప్రభాకర్ సాయి, మస్తాన్, సందీప్, ఉస్మాన్, గంగాధర్, నరసింహమూర్తి, శ్రావణ్, నాగరాజు, అనిల్, జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వభావ్ స్వచ్ఛత.. సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తుమ్మల గ్రామ పంచాయతీ పరిధి లోని పలు గ్రామాల్లో గురువారం ఎంపీడీవో మునెప్ప ఆధ్వర్యంలో స్వభావ్ స్వచ్ఛత , సంస్కార్ స్వచ్ఛత కార్యక్ర మం నిర్వహించారు. పంచాయతీ అధి కారులు, పారిశుద్ధ్య కార్మికు లు స్వభావ్ స్వచ్ఛత .. సంస్కార్ స్వచ్ఛత పై గ్రామ స్తులకు అవగా హన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మునెప్ప మాట్లాడు తూ ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయ తీలలో ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహిస్తా మన్నారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్



లక్ష్మీనరసమ్మ,ఆర్ డబ్ల్యూ ఎస్ జే ఈ అనిల్ , స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఆదినారాయణ,ఎంఈఓ , ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రైతులకు ఇవ్వాలి

### - రైతు సంఘం నాయకులు డిమాండ్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : డి.హీరేహాళ్ మండలం గోడిసెలపల్లి సచివాలయంలో అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం కింద 20,000 ఇవ్వాలని వినతి పత్రం జిల్లా రైతు సంఘం కమిటీ సభ్యులు మల్లికార్జున ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రాజుకు వినతిపత్రం అందించారు అందించారు. ఈ సందర్భంగాఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20,000 ఇస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికలలో హామీ ఇచ్చింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు అధికారంలోకి



వచ్చారు. పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ. 20,000 పెట్టుబడి సాయం రైతులకు ఎంతోకొంత ఉపయోగ పడుతుంది. కనుక తక్షణమే పెట్టుబడి సాయం రూ.20000లు రైతుల ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు సిపిఎం రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం..

- ఎక్యూప్మెంట్ ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి
- సూపర్ స్పెషాల్టీ వైద్యశాలకు కియా రూ.5 కోట్ల వైద్య సామగ్రి వితరణ
- ప్రభుత్వాసుపత్రిని 1200పడకల ఆసుపత్రిగా మారుస్తున్నాం : ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కియా మోటార్స్ ఇండియా చేస్తున్న సేవా కార్యక్రమాలను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. అనంతపురం సూపర్ స్పెషాల్టీ వైద్యశాలకు పెనుకొండ వద్ద ఉన్న కియా సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ కింద రూ.5 కోట్లు విలువైన వైద్య సామగ్రిని వితరణగా అందజేసింది. ఈ మిషన్ల ప్రారంభంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు. కార్డియాలజీ విభాగానికి రూ.2.50 కోట్లు విలువైన ఐవీయూఎన్, ఎఫ్ఎఫ్ఆర్ యంత్రంతోపాటు రూ.2.50 కోట్లు విలువైన స్టంట్లు, యంత్రాలు, అనుబంధ పరికరాలను కియా సంస్థ ప్రతినిధులు అందజేశారు. వాటిని మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కియా ప్రతినిధులను మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు సన్మానించారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ కియా సంస్థ కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ కింద ఇలాంటి సాయం చేయడం అభినందనీయమన్నారు. ఇటీవల గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని ఇందుకోసం ప్రతి సీహెచ్సీలో 45వేల ఇంజక్షన్స్ అందుబాటులోకి





తీసుకొస్తున్నట్టు చెప్పారు. క్యాన్సర్ నివారణ, చికిత్సల కోసం ప్రత్యేత చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అలాగే 6నెలల నుంచి 18ఏళ్ల పిల్లలకు 44రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అక్టోబర్ నెలలో వీటిని ప్రారంభిస్తున్నామన్నారు. మరోవైపు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కియా సంస్థ సూపర్ స్పెషాల్టీకి 5కోట్ల రూపాయలు విలువ చేసే మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాల వలన ఎంతో మంది రోగులకు చికిత్సలు అందుతాయన్నారు. సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో ఇక నుంచి మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. కార్పొరేట్ రెస్పాన్సిబులిటీ కింద మరికొన్ని కంపెనీలు ఇలా వైద్య రంగానికి సాయం అందించాలన్నారు. ఉమ్మడి జిల్లాకు ప్రధాన ఆధారంగా ఉన్న సర్వజనాసుపత్రిలో 1200పడకలకు పెంచుతున్నట్టు చెప్పారు. మంత్రి సత్యకుమార్ కూడా దీనిపై హామీ ఇచ్చినట్టు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# ఐదేళ్ళ ప్రణాళికలతో ప్రతి శాఖ నివేదిక రూపొందించాలి : కలెక్టర్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధనకు అనుగుణంగా జిల్లా స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని మండల, మునిసిపల్ స్థాయిలో ఆచరణ సాధ్యం చేసేలా కార్యాచరణ ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి జిల్లా కలెక్టరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి కలెక్టరు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ముగింపు అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులతో మాట్లాడుతూ వికసిత భారత్ నేపధ్యంలో రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సెప్టెంబరు నెలాఖరుకి అందజేయాల్సి ఉంటుంద న్నారు. అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి నివేదిక అక్టోబర్ 15 లోగా అందజేయాల్సి ఉంటుందన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ పర్యవేక్షణ, అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. ఆమేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన ప్రారంభించ నున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్ళు కాలంలో 2024 నుంచి 2029 వరకూ ఒక విజన్ తో కూడిన నివేదిక అందచేయాలని పేర్కొన్నారు.



జిల్లాలోని ప్రతీ ఒక్క ప్రభుత్వ శాఖ వికసిత 2047 లక్ష్య సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, పరిశ్రమలు, మానవ వనరులు, వైద్య విధానం, నైపుణ్య అభివృద్ధి లక్ష్యాలు సాధన విషయంలో ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ప్రతిపాదనలు అందజేయాల్సి ఉంటుంద న్నారు. వ్యవసాయ, పండ్ల తోటల, ఉద్యానవన రంగాల్లో ప్రస్తుతం దిగుబడులు, రానున్న రోజుల్లో అంతర్ సాగు విధానం , అధిక ఆదాయం, ప్రకృతి సాగు విస్తీర్ణం పెంపు, ఖర్చుల నియంత్రణా విధానంలో మార్పు తీసుకొని రావడం వంటి అంశాలను పొందుపరచాల్సి ఉందన్నారు. అదే విధంగా వైద్య సేవలు, పరీక్షలు, నియంత్రణా విధానం, పరీక్షలు పెంపు, మెరుగైన చికిత్స విధానాలు, ప్రవేటు రంగంలో పొందుతున్న చికిత్సా విధానాలు వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పన, పరిశ్రమలకి అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గ్రోత్ ఇంజన్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, గుర్తింపు పొందిన ప్రాజెక్టులు వారీగా సమగ్ర వివరాలు అందచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న

**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి పట్ల ప్రజలు, యువకులు అప్రమత్తంగా ఉండాలని సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. గురువారం స్థానిక కాలేజ్ సర్కిల్ నుండి షిర్డీసాయి బాబా కల్యాణమండపం వరకు ఎస్పీ వి.రత్న, ఆడిషల్ఎస్పీ ఎ.శ్రీనివాసులు, ధర్మవరం డీఎస్పీ టి.శ్రీనివాసులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అక్కడ సైబర్ నేరాలపై వేణుగోపాల్ విద్యార్థులకు స్క్రీన్పై చూపిస్తూ అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆన్లైన్లో లావాదేవీలు అదికంగా జరుగుతున్న క్రమంలో ఈ తరహాలో మోసాలు బాగా



పెరిగిపోతున్నాయన్నారు. ఈ విషయంలో పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నా ఇటువంటి సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇందుకు కారణం ప్రజలు ,యువకుల్లో అవగాహన లేక పోవడమే అన్నారు. రివార్డులు, క్యాష్బ్యాక్ కోసం అనవసర ప్రయత్నాలతో ఇటువంటి మోసాలకు జరుగుతున్నా యన్నారు. పిన్, సీవీవీకోడ్ లేదా పూర్తి క్రెడిట నెంబరు ఎవరితోనూ షేర్ చేసుకోకూడదన్నారు. ఆన్లైన్ బ్యాంకింగ్ లేదా మొబైల్ యాప్ల ద్వారా మీ క్రెడిట్ కార్డు లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచించారు. వీడియో కాల్స్ చేసి న్యూడ్ ఫోటోలు తీయడం, తరువాత బ్లాక్ మెయిల్ చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఈ సదస్సులో వన్టేన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడప్ప, రామగిరి సీఐ శ్రీదర్, సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డి, ఎస్బీ ఎస్ఐప్రదీప్ కుమార్, సబ్ డివిజన్ లోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : నగర మేయర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని నగర మేయర్ మహమ్మద్



వసీం సలీం సూచించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ కార్యాలయ సమావేశ భవనంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది చేత మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు లతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరవన్నారు. దుమ్ము,ధూళి ఎక్కువగా ఉంటే పలు రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. మనం ఉండే ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో విధులు నిర్వహించే కార్యాలయము కూడా శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,ఇషాక్, అనిల్ కుమార్ రెడ్డి, బాలాంజినేయులు, సంపంగి రామంజినేయులు, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి సంగం శ్రీనివాసులు, వైసీపీ నాయకులు కుళ్లాయస్వామి, గంగాదర్, ఏసీపీ హరి ప్రసాద్, ఈఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టీసీబస్ ఏర్పాటు చేయాలి

**-పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో విద్యను అభ్యసించడానికి వస్తున్నటువంటి విద్యార్థులకు స్కూల్ బస్సు ఏర్పాటు చేయాలనీ కోరుతూ పి ఎస్ యు నాయకులు ధర్మవరం ఆర్టీసీ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్ వినతి పత్రం గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఎస్ యు పట్టణ అధ్యక్షులు నందకిషోర్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణం కు సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు విద్యనభ్యసించడానికి పల్లె ప్రాంతాల నుంచి బస్సును నమ్ముకుని వందలాది మంది విద్యార్థులు వస్తూ ఉంటారు దాదాపుగా 60 నుంచి 100 మంది దాకా విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తుంటారన్నారు. అయితే విద్యార్థులకు అందరికీ కలిపి పాఠశాల, కళాశాల సమయాలకు స్కూల్ బస్సులను ఏర్పాటు చేయాలనీ వారు కోరారు. ప్రధానంగా సంఘాల, చిన్న పట్నం, అప్రా చెరువు, సుబ్బరాయనపేట, తుమ్మల, మల్లెంపల్లి, మరియు గతంలో స్కూల్ బస్సు ఏర్పాటు చేసినటువంటి స్కూల్ బస్సు ఎన్ ఎస్ గేట్ మీదుగా శ్రీహరిపురం, కుంటిమద్ది, పాపిరెడ్డిపల్లి, పోలేపల్లి, చెర్లోపల్లి, మీదుగా రామగిరి వెళ్తున్న బస్సును ప్రాంతానికి బస్సు ఉండేది కానీ ఇప్పుడు వాటిని తొలగించడం జరిగిందన్నారు. తిరిగి తొలగించిన బస్సులను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం దాదాపు కొండలు ఎక్కువ ఉన్న ప్రాంతం రోడ్లు ఎగుడు దిగుడుగా ఉంటాయి ఈ ప్రాంతాలలో ఆటో ప్రమాదాలలు రోడ్డు జరుగుతూ ఉంటాయి ప్రమాదాలను విద్యార్థుల భవిష్యత్తును గుర్తుంచుకొని విద్యార్థులకు స్కూల్ బస్సు ఏర్పాటు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్మవరం డిపో నందు పెద్ద ఎత్తున విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు సాయి, పురుషోత్తం, గణేష్, భారత్, తదితరాలు పాల్గొన్నారు

# రైతులందరికీ పెట్టుబడి సాయం అందించండి : రైతుసంఘం





**శింగనమల,మేజర్ న్యూస్ :** రైతులందరికి అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం20వేలు వెంటనే అందించాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శింగనమల మండల వ్యాప్తంగా పలు గ్రామ సచివాలయాల్లో రైతు సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతుసంఘం మండల అధ్యక్షుడు కోరే శ్రీనివాసులు,కార్యదర్శి ఇరువేందుల కొండారెడ్డి మాట్లాడుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర ఉచిత పంటల భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని తెలిపారు.రైతులకు 2023-24 ఇన్సూరెన్స్ వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు.రైతులకు వ్యవసాయ పంపుసెట్లకు మోటర్లకు మీటర్లు బిగించరాదని 22 జీవోని వెంటనే రద్దు చేయాలని హెచ్.ఎల్.సి చివరి ఆయకట్టు నీళ్లు వెంటనే వదలాలని కోరారు.మండలంలోని చెరువులన్నిటికీ హెచ్ ఎల్సీ ద్వారా నీటిని నింపాలని తెలియజేశారు.శింగనమల చెరువు కింద వరి విత్తనాలు వందశాతం సబ్సిడితో అందివ్వాలని డిమాండ్ చేశారు.ఎరువులు,పురుగు మందులు రైతు సేవా కేంద్రాలు,సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీతో అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,మండల కార్యదర్శి కొండారెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్ , సూర్య ప్రకాష్ ,ఓబిరెడ్డి, రమేష్, వెంకటస్వామి,బాలరాజు,శీనా, భాష,రామాంజనేయులు, జయరాముడు, నిదనవాడ జగన్నాథ్ ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే వైకాపా, కాంగ్రెస్ పార్టీలో విలీనం ఖాయం

**- శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప**



**హిందూపురం మేజర్ న్యూస్:**-రాష్ట్ర చరిత్రలోనే చెరగని సంక్షేమ సంతకం చేస్తున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో విపక్ష వైకాపా దిక్కుతోచని స్థితిలో పడిందని, కాంగ్రెస్ పార్టీలో వారి విలీనం ఖాయంగా కనిపిస్తుందంటూ తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి మేళవింపుగా సాగుతున్న ప్రజాకర్షక పాలన తో ఇక వారికి పుట్టగతులు ఉండవనే వైకాపా నేతలంతా పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో పలువురు వైకాపా నేతలు తమ సొంతగూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకోగా, వాళ్లందరికంటే ముందుగా జగన్ కూడా అదే పనిలో విలీన రాయబారాల్లో బిజిబిజీగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో పార్టీ ఓడిపోయినప్పటినుండి బెంగళూరు లో అదే పనిగా పెట్టుకున్నట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. ఈ నెల 20వ తేదీతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి వందరోజుల సందర్భంగా గురువారం ఈమేరకు తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు వడ్డే అంజనప్ప. ఎన్డీయే కూటమి 100 రోజుల పాలన అద్భుతంగా ఉందని ప్రజలు శభాష్ అంటుంటే జగన్, వైకాపా నేతలు జీర్ణించుకోలేక అవస్థ పడు తున్నారని చురకలు వేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రభుత్వం మాది అని ప్రజలంతా అనుకునేలా తమ ప్రభుత్వం 100 రోజుల పాలన సాగిందన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకుంటునే రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే జూన్-14వ తేదీన చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలతోనే రాష్ట్రం దశ మారిందని, మాటిచ్చిన సంక్షేమాన్ని రెండింతలుగా అందించడంలో కూటమి చరిత్ర సృష్టిస్తోందన్నారు. . ఇచ్చిన మాట ప్రకారం పింఛను వెయ్యి రూపాయలు పెంచారని, మొదటి నెలలోనే 3 నెలల బకాయిలు కలిపి ఇచ్చారని, ప్రతినెలా 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ. 4 వేల పింఛన్ ఇస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షలమందికి ఏకకాలంలో పంపిణీ చేస్తున్నారన్నారు. అది చూసిన తర్వాత కూటమి గెలిచి, చంద్రబాబు సీఎం అయితే సంక్షేమం ఆగిపోతుందని ప్రచారం చేసిన వారంతా నాలుక కరుచు కుంటున్నారని చురకలు వేశారు. మరీ ముఖ్యంగా వైకాపాలో వణుకు తారాస్థాయికి చేరిందన్నారు. రామలక్ష్మణులాగా సమన్వయంతో పనిచేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దెబ్బతో వైకాపా మొత్తం తట్టాబుట్టా సర్దుకునే పనిలో పడిందన్నారు. . వైసీపీ నాయకులు ఏం చేయాలో అర్థంగాని పరిస్థితిలో తలోదారి వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో కీలక నేతగా ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి తర్వాత ఆ పార్టీ పతనం మరింత వేగం పుంజుకోవడం ఖాయమన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరాలనే ఉద్దేశంతో బెంగళూరులో కూర్చొని మంతనాలు జరుపుతున్నారని వెల్లడించారు. ఆ పార్టీ నాయకులు ఏ పార్టీలో చేరాలో తెలియక సందిగ్ధంలో పడిపోయారన్నారు. కొంతమంది బీజేపీలోకి, మరికొంతమంది తెలుగుదేశంలోకి, జనసేన, ఇంకొంతమంది కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలిపారు. ఇక భవిష్యత్తులో వైసీపీకి మనుగడ ఉండదన్నారు. భవిష్యత్తులో ఏపీని దేశానికే ఆదర్శంగా స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆశయంతో చంద్రబాబు, పవన్ కష్టపడి పని చేస్తున్నారని, రానున్న 15 సంవత్సరాల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన రాష్ట్రంగా ఏపీ అభివృద్ధి చెందుతోందని చెప్పారు. దేశంలోనే ఏపీ ఒక ఆదర్శంగా నిలబడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

**మధుమేహ పరీక్ష**

# శిబిరానికి విశేష స్పందన..

**-యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో తేరు బజారులో గల ఆర్య వైశ్య కొత్త సత్రములో యువర్స్ ఫౌండేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు, పాదముల స్పర్శ పరీక్షల శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరామ్, కోశాధికారి బండి నాగేంద్ర, పిఆర్వో రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం సత్రంలో నిర్వహించిన శిబిరంలో ఉచిత మధుమేహ పరీక్షలు ఈసీజీ, పాదముల స్పర్శ పరీక్షలు రక్తపోటు పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయడం జరిగిందని తెలిపారు. 150మందికి వైద్య చికిత్సలను అందజేసి, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. ఈ శిబిరం జైన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వాసికులర్ సైన్స్ (ఏ యూనిట్ ఆఫ్ భగవాన్ మహావీర్ జైన్ హాస్పిటల్ వసంత నగర్ బెంగళూర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ మనోజ్, డాక్టర్ మురళీధర్, సీఈఓ అశోక్ బాబు, కోఆర్డినేటర్ మంజునాథ్ వారి పర్యవేక్షణలో నాణ్యమైన వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. దాదాపు 3వేల రూపాయలు విలువ చేసే పరీక్షలను ఈ శిబిరములో ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిర నిర్వహణకు దాతలుగా డాక్టర్ బి వి సుబ్బారావు, బాలం ఆదిశేషు, రిటైర్డ్ హిందీ పండిట్ సుబ్బరత్నమ్మలు వ్యవహరించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాషా, గర్రె రమేష్ బాబు, బండ్లపల్లి రంగనాథ్, ఓవి ప్రసాద్, పోలా ప్రభాకర్, వంకదారి మోహన్, జయంతి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



**మడకశిర, మేజర్ న్యూస్ :**స్థానిక మండల పరిధిలోని ఎగువ అచ్చంపల్లి గ్రామంలో గురువారం అక్రమ కర్ణాటక మద్యం అమ్ముతున్న తిమ్మయ్య (62) అనే వ్యక్తిని మద్యం కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు.స్థానిక సీఐ కు వచ్చిన సమాచారం మేరకు గురువారం కర్ణాటక సరిహద్దు గ్రామం అయిన ఎగువ అచ్చం పల్లి గ్రామంలో పక్కా సమాచారం తో సీఐ తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించగా తిమ్మయ్య అనే వ్యక్తి వద్ద 4.7 లీటర్ల మద్యం లభ్యం కాగా,అక్రమ మద్యాన్ని సీజ్ చేసి ,నిందితుని పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు .ఈ కార్యక్రమం లో సీఐ తన సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని జన్మదిన వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్** బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలో ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.సప్తపక్వాడ లో భాగంగా పట్టణంలోని పుట్లూరు రోడ్డు సర్కిల్లో ఉన్న మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను జలము శుద్ధి చేశారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి వై రామాంజనేయులు మాట్లాడుతూ ప్రధాని మోదీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా సంక్షేమంతో దేశ అభివృద్ధి పథ పై మోదీ వేస్తున్న అడుగులను కొనియాడారు.ఈ కార్యక్రమంలోతాడపత్రి నియోజకవర్గం కన్వీనర్ చవ్వా రంగనాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శింగిరిలక్ష్మీనారాయణ,సంజీవరెడ్డి,ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ వై రామాంజనేయులు,ఓబిసి మోర్చా జిల్లా ప్రోగ్రాంకోఆర్డినేటర్ చెన్న రంగనాయకులు, ఓబిసి మోర్చా రజక సెల్ కన్వీనర్ జె.సుబ్బరాయుడు,ఓబిసి మోర్చా జిల్లాప్రధానకార్యదర్శి శివ సంజీవరాయుడు,చేనేత జిల్లా అధ్యక్షుడు పరిశె నారాయణస్వామి,కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాల కంబగిరి,బిజెపి తాడిపత్రి పట్టణ ఉపాధ్యక్షుడు భీమలింగ రెడ్డి,తాడిపత్రిపట్టణప్రధానకార్యదర్శి కృష్ణ మోహన్,కిషన్ మోర్చా తాడిపత్రి మండల అధ్యక్షుడు రాజా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యామ్ గేట్లన్నీ మార్చాలి

**– జిల్లాలోన్ని చెరువులన్ని హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ నీటితో నింపాలి – కలెక్టరేట్ వద్ద సీపీఐ, రైతు సంఘం ధర్నా**



**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాకు ప్రధాన నీటి వనరైన తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు కాలపరిమితి ముగిసిందని, డ్యామ్ భద్రత దృష్ట్యా గేట్లన్ని మార్చాలని,హెచ్.ఎల్.సి. ఆధునీకరణ పనులు చేపట్టాలని, హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కలెక్టరేట్ రెవెన్యూ భవన్ కార్యాలయంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ సమావేశంలో తీర్మానం చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం అనంతపురము కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లుతున్న మంత్రి పయ్యాలు కేశవ్‌కు సీపీఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. అనంతరం జాఫర్ మీడియాతో మాట్లాడుతూ తుంగభద్ర బోర్డు కు స్పష్టం చేసిన ఏకే బజాజ్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొని వచ్చి తుంగభద్ర డ్యాం 33 గేట్లను మార్చి వాటి స్థానములో కొత్త గేట్లు అమర్చాలని డిమాండ్ చేశారు. తుంగభద్రలో పుష్కలంగా నీరు ఉన్నా హెచ్ఎల్సీ ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని తీసుకోలేకపోతున్నామని, కాలువ సామర్థ్యాన్ని 4200 క్యూసెక్కుల నీరు తీసుకెనేలా ఆదునీకరణ చేపట్టాలని కోరారు.జిల్లాలోని అన్ని చెరువులను నింపడానికి చర్యలు చేపట్టడం ద్వారా హెచ్.ఎల్.సి ఆయకట్టుతోపాటు అన్ని చెరువుల కింద రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. హంద్రీ నీవా నీరు పొలాలకు చేరాలంటే పిల్ల కాలువలు తవ్వాలని కోరారు. కాలువ వెడల్పు పెంచి, లైనింగ్ వేయాలని, కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సకే రుద్విక్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీ. నారాయణస్వామి,లింగామయ్య, శ్రీరాములు, రమణ, సంతోష్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప యాదవ్,రూరల్ మండల కార్యదర్శి రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ నగర సహాయ కార్యదర్శి అల్లి పీరా తదితరులు పాల్గొన్నారు.

# బ్లూమూన్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలో అనంతపురం రోడ్డులో ఉన్న జూనియర్ కళాశాల నందు గురువారం కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు సాదర స్వాగతం ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యా సంస్థల అధినేత మంచి శివశంకర్ హాజరయ్యారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు నూతన విద్యా విధానం, ప్రస్తుతం విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుందో వివరించా రు. విద్యార్థులు నచ్చిన సబ్జెక్టులను ఎన్నుకొని అందులో ప్రదీప్ కలపరచాలని తద్వారా, ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు అని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు ఎలా వేసుకోవాలన్న దానిపై విశానిర్దేశం చేశారు. అనంతరం మొదటి సంవత్సరం, విద్యార్థులు సీనియర్ విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం కలిసి చైర్మన్ మంచి శివశంకర్ కు పూలమాలలు వేసి దుశ్యాలవులతో సన్మానించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హిందూపురం మేజర్ న్యూస్:–పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజుని పురస్కరించుకొని 15 రోజుల సేవా పక్షోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అని రక్తదానం చేయండి ప్రాణదాతలుగా మారండి అని ఎంతోమంది పెద్దలు తెలియజేశారు అన్ని దానాల్లో కన్నా గొప్పదానం రక్తదానం అటువంటి రక్త దానాన్ని కర్మయోగి నరేంద్ర మోడీ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా అందించడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు సురువ రామాంజనేయులు, బిజెపి తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి,సంపర్క అభియాన్ రాష్ట్ర కన్వీనర్ మేలుకుర్తి హరి, 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర,మహిళా మోర్చా రాష్ట్రఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్,జిల్లా కార్యదర్శి తిరుమలేష్,అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్,సేవ పక్వాడ్ జిల్లా కోకన్వీనర్ చంద్ర,పట్టణ అధ్యక్షులు నగేష్,రూరల్ మండలాధ్యక్షులు చక్రపాణి రెడ్డి,గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.



# గ్రామ సంఘం వారోత్సవాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓ రువాయి పంచాయతీ చెరువువాండ్లపల్లి గ్రామం నందు గురు వారం గ్రామ సంఘం వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం రవీంద్ర హాజర య్యారు. సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామ సంఘం వారోత్సవాలలో 2023-24 ఆడిట్, ఆదాయ, వ్యయం వివరాలు, లీడర్ల కొటేషన్ ప్రకారం మార్పు తదితర అంశాలపై సమావేశం లో చర్చించారు. సందర్భంగా నే గ్రామ సంఘం పనితీరును సభ్యులకు వివరిం చారు. కార్యక్రమంలో సిసిలు కదిరప్ప , హనుమంతు, విఓఏ ఆంజనేయులు, ఉమాదేవి, ప్రదీప్, పుష్పావతి, శోభారాణి ,వివో లీడర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# యోగా క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల క్రీడా కారులకు ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ చేతులమీదుగా గురువారం సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విశాఖపట్నం జిల్లా లోని భీమిలీలో జరి గిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ పాఠశాలలో 10వ, 8వ, 7వ తరగతి చదువుతున్న శ్రీజా రెడ్డి, దీక్షిత, శైలజ, వినూత్న, లహరి, రేవంత్ రాయల్, కార్తీ క్ నాయుడు, యువ రాజ్, చరణ్ నాయక్ లు పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. వీరిలో ఇరువురు క్రీడాకారులు హిమా చల్ ప్రదేశ్ లోని ఊనా లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చదువు తో పాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొ నడం సంతోషదాయ కమని తెలిపారు. విద్యార్థులకు చదు వుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢత్వం పెంచుతాయని చెప్పారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్ కు ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు అభినందనలు తెలియజేశారు. అన్నివిధాల సహాయ సహకారాలు అందించిన ఉమ్మడి అనంతపురం జిల్లా క్రీడా అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలుషిత నీరుతాగి నాలుగు పాడి ఆవులు మృతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం ప్రాంతానికి చెందిన పాడి రైతు ఆంజనే యులకు చెందిన నాలుగు పాడి పశు వులు మృతి చెందాయి. బుధవారం వరకు ఆవులు బాగా మేత తిన్నాయని, అయితే ఇంటి సమీపంలోని ఉన్న కరిషితమైన నీరు తాగడం వల్ల మృతి చెందినట్లు బాధిత రైతు కన్నీటి పర్యంత మయ్యారు. పాడిపశు వులే జీవనాధారంగా కుటుంబ పోషణ సాగిస్తున్న రైతు ఆంజనేయులు ఒక్కసారిగా ఉన్న నాలుగు పాడి ఆవులు మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయింది. దాదాపు మూడు లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ ఆదుకోవాలని బాధ్యత రైతు వేడు కొంటున్నాడు

# మెదడువాపు వ్యాధితో బాధపడుతున్న బాబుకు ఆర్థిక సహాయం



హిందూపురం మేజర్ న్యూస్:మెదడు వాపు వ్యాధితో బాధపడుతున్నా హర్షిత్ కి రూ. 60 వేల 105 రూపాయలు ఆర్థికసాయం అందించిన ఏ హెచ్ ఓ ఫౌండేషన్ విజయ వాడ తాడేపల్లిగూడెంకి చెందిన తిప్పాని సతీష్ కుమార్, దుర్గ కు మూడో సంతానం హర్షిత్ బాబుకి పుట్టుకతో మెదడు వాపు వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందడంతో , బాబుకి మెరుగైన చికిత్స అందించడం కోసం వారి కుటుంబ సభ్యులు సహాయం కోరగా, ఏహెచ్ఓ ఫౌండేషన్ సభ్యులు బాలకృష్ణ , కిషోర్ సోషల్ మీడియా ( వాట్సప్ స్టేటస్) ద్వారా సేకరించిన మొత్తం నగదు 60 వేల 105 రూపాయిలు, గురువారం ఏహెచ్ఓ ఫౌండేషన్ సభ్యులు వారి తల్లితండ్రుల కి అందించడం జరిగింది. మేము పెట్టిన పోస్ట్ కి స్పందించి ఆ బాబు ట్రీట్మెంట్ కోసం సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా మా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు .ఈ మంచి కార్యక్రమానికి సహకరించిన స్వాతి కి , మన ట్రస్ట్ సభ్యులు రాంబాబు , తేజ , ఫైరోజ్ లు అందరి తరుపున ధన్యవాదము తెలియజేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం : కౌన్సిలర్ రహమత్ బీ



హిందూపురం మేజర్ న్యూస్:– పరిసరాల పరిశుభ్రతతో పర్యావరణ పరిరక్షించడానికి సాధ్యమవుతుందని కౌన్సిలర్ రహమత్ బీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా హిందూపురం పట్టణ పరిధిలోని మోడల్ కాలనీలోగల 12వ వార్డు ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలోగురువారం నిర్వహించిన 'స్వచ్ఛత 'హి' సేవ కార్యక్రమానికి కౌన్సిలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,పాఠశాల హెడ్మాస్టర్ హబీబా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, పర్యావరణ కార్యదర్శిలు కే రమేష్ ,జి రమేష్ , మహమ్మద్, షబ్బీర్, డి శివరాజ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అధికారులు విద్యార్థులు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం పట్ల ప్రతిజ్ఞ చేశారు.ప్రతి ఒక్కరూ మొక్కల నాటి వాటిని పెంచి పోషిస్తే పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని కౌన్సిలర్ తెలిపారు.

## భారీగా డబ్బు కాజేసి... హత్య చేసిన కేసులో

# అనంతపురం 4వ సెషన్స్ జడ్జి కోర్టు సంచలన తీర్పు

**– ఒకరికి జీవితఖైదు... ఏడుగురికి చెరో 7 సంవత్సరాల జైలు శిక్ష – 8 మంది నిందితులకు చెరో రూ. 5 వేలు జరిమానా**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భారీగా డబ్బు కాజేసి... ఒకర్ని కిడ్నాప్ చేసి ఆపై హత్య చేసిన కేసులో అనంతపురం 4 వ సెషన్స్ జడ్జి కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. బసిరెడ్డి రమేష్ రెడ్డి ఇతనికి జీవిత ఖైదు సూర్యనారాయణ రెడ్డి ... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష , రూ 5 వేలు జరిమానా, సుదర్శన్ రెడ్డి... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష , రూ 5 వేలు జరిమానా, లక్ష్మి ...ఈమెకి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష . రూ 5 వేలు జరిమానా,. నాగరాజు ....ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష %ఆ% రూ 5 వేలు జరిమానా, చంద్రాయుడు... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష , రూ 5 వేలు జరిమానా, హరినాథరెడ్డి...ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష , రూ 5 వేలు జరిమాన, ప్యాపిలి మురళి... ఇతనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష , రూ 5 వేలు జరిమానా విధించారు.
వీరందరిదీ తెలికి, మామిళ్ళవారి పల్లి, తుట్రపల్లి, అనంతపురం టౌన్, రామాపురం, నాగలూరు, మామిళ్ళపల్లి, సూర్యదేవర నగర్ ప్రాంతాలు/ గ్రామాలకు చెందిన వారు.

అనంతపురం నగరం నీరుగంటి వీధికి చెందిన ఫిర్యాది భాగ్యలక్ష్మి తమ్ముడైన విజయ్ మోహన్ లు సొంత పనిమీద 12.09.2015 వ తేదీన పామిడి పట్టణానికి వెళ్లారు. ఈ 8 మంది నిందితులు మూకుమ్మడిగా అక్క, తమ్ముడులను కిడ్నాప్ చేసి బెదిరించి వారి వారి బ్యాంకు అకౌంట్లో ఉన్న రూ. 47 లక్షల రూపాయలు బ్యాంకు నుండి విత్ డ్రా చేయించారు. ఈ విషయం ఎక్కడ బయట పడుతుందనే ఉద్దేశంతో ఫిర్యాదు తమ్ముడు విజయ్ మోహన్ ను 25.12.2015 వ తేదీన గొంతు నులిమి చంపి,నీటి కాలువలో పడసినట్లు భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు 31.12.2015 వ తేదీన అప్పటి పామిడి సి.ఐ ఆర్ రవి శంకర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం... నాల్గవ సెషన్ జడ్జ్ అనంతపురం నందు చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో గౌరవ జడ్జి శ్రీమతి శోభారాణి గారు13 మంది సాక్షులను విచారించి నేరం రుజువు అయినందున ఈ రోజు నిందితులకు పైవిధంగా శిక్షలు వేస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసు ను %ట్రా% శ్రీమతి సృజన ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. అనంతపురం జిల్లా ఎస్పీ సార్ గారి ఆదేశాల మేరకు పామిడి సి.ఐ, కోర్టు మానిటరింగ్ సిస్టం సి.ఐ ఆర్ ప్రతాప్ రెడ్డి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై %వా%.శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్లు సౌ రెడ్డి, లక్ష్మీనారాయణలు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతుకృషి చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి ఆర్ రవిశంకర్ రెడ్డి సహా పి.పి మరియు పోలీసు అధికారులు, కోర్టు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# ఉద్యాన పంటలకు వాతావరణ బీమా అమలు చేయాలి

**– బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటలకు వాతావరణ బీమా చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్టికల్చర్ డైరెక్టర్ కే.శ్రీనివా సులకు బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో వ్యవసాయ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నా రని, రైతులను వేరుశనగ, ఉద్యాన పంట రైతులు అధి కంగా సాగు చేస్తార న్నారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా సకాలంలో వర్షాలు లేని కారణం గా తీవ్రంగా నష్టపోతు న్నారు. పంటలకు అధికంగా తెగుళు రావడంతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నా రు. వేరుశనగ పంటకు ఇచ్చిన విధంగానే ఉద్యాన పంటలకు కూడా వాతావరణ బీమా అమలు చేయాలని గురువారం గుంటూరు లోని హార్టికల్చర్ డైరెక్టర్ ను కలిసి సమస్యను వివరించి చర్చించి వినతి పత్రం అందజేసి నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని,వేలాది ఎకరాల్లో ఉన్న ఉద్యా న పంట రైతులు వేలకు వేల రూపా యలు పెట్టుబడి పంటలు వేయలేక ఇదే ఓకే పంట సంవత్సరం పొడవునా ఆధారపడి జీవించాల్సి వస్తుంది. పంటలలో



సరైన దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఉత్పత్తి ఉన్న కొంతమంది రైతులు సరైన మార్కెట్ సదుపాయం లేని కారణంగా నష్టపోతు న్నారు. గతంలో జిల్లాలో కిసాన్ రైలు ఉండేది దాన్ని తిరిగి కొనవధించాలని కోరడం జరిగిందని వాటిని ప్రోత్సహిం చాలని ఈ సంద ర్భంగా వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు మంజు,మహేష్,బాబు,రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన విద్యార్థులు..

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి విద్యానికే తన్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యా యులు, విద్యార్థులు విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి విద్యానికేత న్ కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడు తూ వరద బాధితుల కోసం తమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి విరాళాలు సేకరిం చామన్నారు. తమ వంతు సహాయంగా రూ.9500 ముఖ్య మంత్రి సహాయ నిధికి పంపమన్నారు. విరాళాల సేకరణలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయ బృం దానికి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ జంగం శ్రీనివాసులు, , విద్యార్థులు పాల్గొన్నారు.



## సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం

**– సాగునీటి సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం తాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ జగదీశ్, జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం, రాయదుర్గం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, శింగనమల, తాడిపత్రి ఎమ్మెల్యేలు, మండల, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ఫీల్డ్ కెనాల్స్, మెయిన్ కెనాల్స్, పూడికతీత (ప్రధాన కాలువలు అయిన యాడికి, పెద్ద వడుగూరు – చాగల్లు కాలువల్లో పూడిక తీత, కంపచెట్ల తొలిగింపు ), సుబ్బారాయ సాగర్ ముచ్చుకోట డ్యాంలను త్వరితిగతిన నింపాలని, సౌత్ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ని మరియు ఇరిగేషన్ అధికారులను కోరారు.







# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి : ఎంపిపి

**– ముగిసిన మండల సర్వసభ్య సమావేశం**

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీడీఓ నిర్మలా కుమారి, వైస్ ఎంపీపీ విజయా మరియు మండల వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ యోగేశ్వరి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను అధికారులు దృష్టి పెట్టి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని తెలియజేశారు.గ్రామాలలో పరిశుభ్రతను నెలకొల్పేలా పంచాయతీ అధికారులు పనిచేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని తెలియజేశారు.శింగనమల మండల కేంద్రానికి రావడానికి సిక్స్ వే దగ్గర రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు బ్రిడ్జి నిర్మించాలని కోఆప్షన్ సభ్యులు మార్తాడు ఆలీభాషా అధికారులకు తెలియజేశారు.

## మార్కెట్లో ఆయిల్ ధరలను విపరీతంగా పెంచిన వ్యాపారస్తులపై కేసు నమోదు

పరిగి, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం సెప్టెంబర్ 14 నుండి ఇంపోర్ట్ డ్యూటీ ఆయిల్ రేట్స్ పై హైక్ చేయడంతో మార్కెట్లో ఆయిల్ ధరలను విపరీతంగా పెంచిన వ్యాపారస్తులు ఆయిల్ ధరలు అధిక ధరలకు అమ్ముతున్నారని ఫిర్యాదును స్వీకరించిన హిందూపురం లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ పరిగి మండలంలో ఆయిల్ పాకెట్స్ ను కొనిపించి వాటి ధరలను పరిశీలించగా, ఆయిల్ పాకెట్స్ పై ఎమ్మార్పీ 108 రూపాయలు ఉండగా వ్యాపారస్తులు 120 రూపాయలతో అమ్మడము జరిగింది. అంతేగాక వారు ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్ముతూ బిల్లు ఇవ్వమని కోరగా బిల్లు ఇవ్వలేదు. అలా ఆయిల్ పాకెట్స్‌ను అధిక ధరలకు అమ్ముతున్న వారిపై కేసులను నమోదు చేశామని తెలిపారు



## ప్రభుత్వ ఉద్యోగిపై టిడిపి లీడర్ బెదిరింపులు

పరిగి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతల దౌర్జన్యాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అధికారం అండగా ఉంది తామేం చేసినా చెల్లుబాటవుతుందని పరిగి మండలం శాసనకోట గ్రామ సచివాలయం సిరికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్ రెడ్డిపై వినలేని పదజాలం వాడుతూ బండ బూతులు చరవాణి ద్వారా తిట్టిన టిడిపి సెల్ కార్యదర్శి వెంకటేష్ సబ్సిడీ ఉలవలు పంచే విషయంలో తాము చెప్పిన వారికే ఇవ్వాలని మేము వచ్చేంతవరకు పంచేందుకు వీలులేదని అసభ్య పదజాలంతో దూషించాడు. మండల స్థాయి ఆపై అధికారులపై రెచ్చిపోయారు. గురువారం పవన్ కుమార్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్ఐ రంగుడు యాదవ్‌ని సూర్య (మేజర్ న్యూస్) వివరణ కోరగా కేసు నమోదు చేశామని తెలిపారు.

## ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం

**– హిందూపురం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి**

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక హిందూపురం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆధునీ కరణ పనుల్లో భాగంగా పలువురు దాతల సహాయ సహకారాలతో శరవేగంగా అభివృద్ధి పనులు సాగుతున్న నేపథ్యంలో గురువారం తెలుగు నాడు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ని సవినయంగా ఆహ్వానించి తమ వంతు సహాయ సహకారాలను అందించి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య హిందూపురం స్టాఫ్ రిపోర్టర్ నాగేంద్ర కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ నిత్యం సమాజం కోసం పోరాడే జర్నలిస్టు సమాజంలో ఆదర్శంగా నిలిచే గొప్ప వ్యక్తిగా మేము గౌరవిస్తామని ప్రెస్ క్లబ్ అందరికీ ఉపయోగపడుతుంది కాబట్టి వ్యక్తిగతంగా తమ వంతు సహాయం చేస్తూ తమ కమిటీలోని సభ్యులతో మిత్రులతో ఆర్థికంగా అభివృద్ధి పరంగా సహాయ సహకారాలను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# సత్యసాయి నీటి సరఫరా కార్మికుల హర్షాతిరేకం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే సింధూర రెడ్డి, సత్యసాయి తాగునీటి సరఫరా కార్మికుల పోరాటం ఫలించింది. ప్రభుత్వం స్పందించి బకాయి వేతనాలు విడుదల చేయడంతో కార్మికుల్లో ఆనందం వెల్లువిరిసింది. గురువారం హనుమాన్ సర్కిల్ లో కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్మికులు రికార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం తప్పిదాల వల్లే, కార్మికులు ఇబ్బందులు పడ్డారన్నారు. 7 నెలల బకాయిలు, పిఎఫ్, తదితర సమస్యలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన సమస్యలు




కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సామ కోటి ఆదినారాయణ, రామ్ లక్ష్మణ్ లు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్, కార్మిక నాయకులు మధుసూదన్, చంద్ర, శ్రీనివాసులు, చందు, ప్రభు పాల్గొన్నారు.

# విద్య వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

**అనంతపురము విద్య, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) అనంతపురం జిల్లా మహాసభలు కళ్యాణదుర్గం పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి టీ సర్కిల్ వరకు వేలాదిమంది విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ జండాలు చేత పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి జాన్సన్ బాబు శివారెడ్డి, మాజీ నాయకులు నారాయణస్వామి, బి.గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం విద్యను పూర్తిగా కాషాయకరణకు మార్చే పద్ధతుల్లో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరారు. దేశంలో మహిళల పైన హత్యాచారాలు దాడులు జరుగుతున్నప్పటికీ కఠినమైన శిక్షలు ఉన్నప్పటికీ వాటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం చెందాయని మండిపడ్డారు. రాష్ట్రంలో నూతనంగా మెడికల్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వానికి వద్దు అని ఎన్ఎంసికి లేఖ రాయడం పేద విద్యార్థులకు చదువుల దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రబడుతుందని పేర్కొన్నారు. దానిని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్



ఆధ్వర్యంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసంత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానిక ఏఎస్ఎఫ్ సమరశీల పోరాటాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కులాయిస్వామి, జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్స్ సాయి స్వరూప ,నరసింహ ,వెంకట్ నాయక్ ,అంజి ,వంశీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు రాధా ,జ్యోతి ,వెన్నెల ,సైలు ,మంజునాథ్ ,ఉమామహేష్ ,చందు, నవీన్ ,వినోద్, అరుణ్ ,రషీద్ ,పవన్ ,సిద్దు ,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చెరువుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

## – మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వినతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :అనంతపురము జిల్లాలోని హెచ్ఎల్సీ, హంద్రీనీవా ప్రాజెక్టులల్లో నీరు సంవృద్ధిగా ఉన్నాయని, వీటిని జిల్లాకు వీలైనంత ఎక్కువగా తరలించి ప్రతి చెరువుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని గురువారం కలెక్టరేట్‌లో జరిగిన ఐఏబీ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సి.మల్లికార్జున గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఉమ్మడి అనంతపురం జిల్లాలో వరుస కరువులతో ప్రతి సంవత్సరం రైతులు పంటలు నష్టపోతున్నారని, కనీసం పెట్టుబడులు రాక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఎగువ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల తుంగభద్ర డ్యామ్ లోను శ్రీశైలం డ్యామ్ లోను పూర్తిస్థాయిలో నీరు నిండిపోయయని,తుంగభద్ర, శ్రీశైలం నుండి అత్యధికంగా ఈ సంవత్సరం వందలాది టిఎంసిల నీరు సముద్రం లోకి పోవడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి హెచ్.ఎల్.సిని ఆధునికరణ చేసి హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి జిల్లాలో హెచ్.ఎల్.సి చివరి ఆయకట్టుకు హంద్రీనీవా కింద నిర్దేశించిన 3,50,000 ఎకరాలకు సాగునీరు అందించి క్రింద ఉన్న



చెరువులతోపాటు జిల్లాలో ఉన్న అన్ని చెరువులు నీరు అందించి సాగునీరు త్రాగునీరు సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘము జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు టి. నారాయణస్వామి, బండి రామకృష్ణ,జిల్లా సహాయ కార్యదర్శిలు లలితమ్మ, ఎం.రమేష్ కౌలు రైతు సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, రాప్తాడు నియోజకవర్గం నాయకులు రాకెట్ల రాము,రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ కార్మికులకు గొప్ప ఆసరాగా నిలిచిన మహాత్మాగాంధీ ఉపాధి పథకాన్ని గొంతు నులిమి వేయడానికి కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం అంటూ లేదని, గత ఏడాది ఉపాధి పథకంలో దేశవ్యాప్తంగా 1,05,000 వేల కోట్లు ఖర్చుకాగా ఈ బడ్జెట్లో రూ. 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఈ నిధులు సరిపోవన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు టీ.ఎస్ వలి, సి.పరశురాముడు, సుజాత,విద్యార్థి యువజన నాయకులు వేమన, శివకుమార్, బాలకృష్ణ అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# బాధితుడికి టిడిపి నాయకుల పరామర్శ

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని కుటాలపల్లి తండాకు చెందిన తెదేపా నాయకులు వడిత్య శంకర్ నాయక్ అనారో గ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతు న్నారు. విషయం తెలుసుకొన్న మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను పరామ ర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. పరామర్శించిన వారిలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూ షణం నాయుడు, పల్లపు శ్రీరాములు, కె. బయారెడ్డి, మాజీ డైరెక్టర్ నరసింహులు, ఎం రవి కుమార్, ఎం నరసింహులు, ఎస్ కేశవరెడ్డిలు ఉన్నారు.

# చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని చేనేత కార్మికులు మాస్టర్ వీవర్లు నూతనంగా సహకార సంఘాలు ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అందుకు దరఖాస్తు చేసుకోవచ్చని చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి ఆర్. రమేష్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పట్టణ ప్రాంతాల్లో అయితే కనీసం 50 మంది గ్రామీణ ప్రాంతాల్లో అయితే 30 మంది సంఘం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. సంగం సభ్యులు తమ వాటాగా ఒక్కొక్కరు 1000 రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ వాటా తమ వంతు జమ చేస్తుందన్నారు. సంఘం ఏర్పాటు వల్ల చేనేతలు తమ ఉత్పత్తులను రాష్ట్ర జాతీయ వస్త్ర ప్రదర్శనలో విక్రయించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఆప్కో ఇతర ప్రభుత్వ సంస్థల నుండి ఆర్డర్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. సంఘాల సభ్యులు చెల్లించే వాటా దనం ఆయా మండలాల్లో సహకార బ్యాంకులలో డిపాజిట్లు చేయబడుతుందన్నారు. సంఘాలకు ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. చేనేతలు మరిన్ని వివరాలకు దరఖాస్తు పొరాలకు పుట్టపర్తి లోని దీన జనోద్ధారణ భవన సదుపాయంలో చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

# పరిగి హైస్కూల్లో ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభం




పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా పరిగి మండలం కు సంబంధించి అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అథ్లెటిక్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోత్సవానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిప్యూటీ తహసిల్దార్ మండల విద్యా అధికారులు లక్ష్మీదేవి ఎంఈఓ 2 శేషాచలం సచివాలయ సెక్రటరీ ప్రధానోపాధ్యాయులు కృప సత్యరాజ్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం అథ్లెటిక్స్ లో భాగంగా రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్, చెస్ మరియు యోగా క్రీడలందు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలందు మొదటి, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులు తర్వాత జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు.

# ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వందరోజుల పాలన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన సాగిందని అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి వందరోజుల పాలనలో వంద అభివృద్ధి, సంక్షేమాలకు పెద్ద పీట వేసిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే పింఛన్ల రూ వేలకు పెంచి ఒకేసారి రూ.7వేలు అందించడం దేశంలోనే మొదటి రాష్ట్రం అన్నారు. మిగిలిన సూపర్ సిక్స్ హామీలన్ని దశలవారిగా కచ్చితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తారని మంజు పేర్కొన్నారు.



# నేడు రామసాగరంలో "జనం బాట" కార్యక్రమం

## - పాల్గొనున్న మంత్రి పయ్యావుల కేశవ్

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : శుక్రవారం మండల పరిధిలోని రామసాగరం సమీపంలోని బూదిగుమ్మ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం 10గంటలకు ఆంజనేయ స్వామికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రామసాగరం గ్రామంలో "జనం బాట" కార్యక్రమంలో పాల్గొని ప్రారంభిస్తారని టిడిపి మండల నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, కన్వీనర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నూరు రోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించేందుకు, అలాగే



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యత చేపట్టిన తర్వాత మొదటిసారిగా మండలంలో జనంబాట కార్యక్రమం రామసాగరం గ్రామం నుంచి ప్రారంభించడంతో భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని కావున జనం బాట కార్యక్రమానికి టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు.

# ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో.. అవినీతి అక్రమాలను ప్రోత్సహించడం తగదు

## - మండల విద్యాశాఖ అధికారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి - విద్యార్థి సంఘాల డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, అర్హత లేని ఉపాధ్యాయుల చేత విద్యా బోధన చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల యాజమాన్యాల పట్ల ఎలాంటి చర్యలు తీసుకోకుండా, వారి అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్న మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప పై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. పట్టణంలోని ఆంగ్లం మాధ్యమ పాఠశాల యాజమాన్యాల పట్ల పక్షపాత ధోరణి ప్రదర్శిస్తున్న మండల విద్యాశాఖ అధికారి తీరును నిరసిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతిపత్రాన్ని తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషాకు అందజేశారు. స్థానిక మహేశ్వరి, వివేకానంద, ఏ వి ఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో కనీసం క్రీడా మైదానం లేదని గుర్తు చేశారు. కనీస అర్హత లేని వారితో బోధన సాగిస్తున్నారని, పాఠ్యపుస్తకాలు, విద్యా సామాగ్రి, యూనిఫామ్ విక్రయాలు జరుపుతూ పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చినట్లు విమర్శించారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు లేనట్లు ఆరోపణలు ఉన్నాయని, పాఠశాల నిర్వహణ కు అనుమతి ఒకచోట ఉంటే మరోచోట పాఠశాలలు నడుస్తున్నాయని గుర్తు చేశారు. ప్రవేట్ పాఠశాల యాజమాన్యాల అవినీతి తంతును మండల



విద్యాశాఖ అధికారి దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన ఆయన పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగి ఐదేళ్లు మించి ఒకే చోట విధులు నిర్వర్తించడం అసాధ్యమని, అయితే ఉరవకొండ మండల విద్యాశాఖ అధికారి ఇక్కడే ఎనిమిది ఏళ్లు తిష్ట వేయడంలో మతలబు ఏమిటో అర్థం కావడం లేదని మండిపడ్డారు. జిల్లాస్థాయి విద్యాశాఖ అధికారులు సత్వర విచారణ జరిపి ఎంఈఓ పై తక్షణ చర్యలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బ్రహ్మ, ఆర్ఎస్వైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, పిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఓ జిల్లా నాయకులు రామాంజనేయులు, పిఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పి. భాస్కర్, ఎస్‌జెఎస్ఎఫ్ మండల కార్యదర్శి సాగర్, సంఘం సభ్యులు ఠాగూర్, వంశీ, వినోద్, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెట్టాలన్నదే మా లక్ష్యం : ఎమ్మెల్యే దగ్గుపాటి

## - క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి పయ్యావుల, కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి
## - నగరంలో మూడు అన్న క్యాంటీన్లు అట్టహాసంగా ప్రారంభం - చిన్నారులకు అన్నం తినిపించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : పేదల కడుపుకు అన్నం అందాలని..ఆ రోజు ఎన్టీఆర్ తపించారని ఆ లక్ష్యానికి అనుగుణంగానే తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రి పయ్యావుల, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి హాజరు కాగా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఓల్డ్ టౌన్ లోని గుత్తి రోడ్డు లో ఒక అన్న క్యాంటీన్ మొదటి ప్రారంభించగా, ఆతర్వాత రైల్వే స్టేషన్ వద్ద ఒక అన్న క్యాంటీన్, బళ్లారి బైపాస్ లో మరో క్యాంటీన్ ప్రారంభించారు. క్యాంటీన్ లో చిన్నారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి భోజనం తినిపించారు. ఈ సందర్భంగా ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఆ రోజు పేదలకు ఎన్టీఆర్ కూడు, గుడ్డ, నీడ అందించాలని తపించారని.. అందులో భాగంగానే 2014-19 సమయంలో చంద్రబాబు అన్న క్యాంటీన్లను తీసుకొచ్చారన్నారు. అయితే ఆ క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేయించిందన్నారు. పేదలకు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ఆగష్టు 15 నుంచి దశల వారిగా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామని.. దశల వారిగా వీటిని విస్తరిస్తామన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే తాము అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పామని.. ఇచ్చిన హామీని నెరవేరస్తూ మూడు క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. గతంలో అనంతపురం నగరానికి వచ్చే పేదలకు, కూలీలు, యాచకులకు అన్న క్యాంటీన్లు తక్కువ ధరకే అన్నం పెట్టాయని.. కానీ జగన్ రెడ్డి



నిర్లక్ష్యంగా వీటిని మూసివేశారన్నారని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మండిపడ్డారు. రానున్న రోజుల్లో మరిన్ని క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ఆదినారాయణ, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర నాయకులు సుధాకర్ నాయుడు, గంగారామ్, మాజీ మేయర్ మదమంచి స్వరూప, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, మాజీ కార్పొరేటర్లు రంగాచారి, రాజారావు, కార్పొరేటర్ శ్రీలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల్ మధు, గోళ్ళ సుధాకర్ నాయుడు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు ఉమర్, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, సైఫుద్దీన్, కృష్ణం రఘు, తాటి మధు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా కంటే ముందుగా నీటిని విడుదల చేయిస్తాం

## ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

### హెచ్.ఎల్.సి నీటి విడుదలతో రైతుల లో సంతోషం నింపుతాం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ 23 వ తేదీ సోమవారం హెచ్. ఎల్.సి. కాలువ కి నీటి నీ విడుదల చేయిస్తామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని,రైతులు ఎవరు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం.130 రోజులు నీటి సరఫరా ఉంటుందని అన్నారు.గతంలో ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ఉండేది, ఇప్పుడు అలా ఉండదు,హెచ్.ఎల్.సి.కాలువకి నీటి సరఫరా ఒకే విధంగా ఉంటుందని తెలిపారు. శింగనమల నియోజక వర్గం లోని మధ్య పెన్నర్ దక్షిణ కాలువ పరిధిలో రెండు రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఈ నెల 23వ తేదీన కాలువకు నీరు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులు ఆదేశించారు. గత ప్రభుత్వం కనీసం డ్యాం గేట్లు కూడా మరమ్మతులు చేయలేని పరిస్థితి. నెల రోజుల నుండి శింగనమల నియోజకవర్గ సీనియ ర్ నాయ కులతో కలిసి పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అంద జేశాం.ఈ రోజు ఐ.ఎ.బి. సమావేశం ఉమ్మడి జిల్లా మంత్రులు పయ్యా వుల కేశవ్, సత్య కుమార్ నియోజకవర్గ నీటి సమస్య పరిష్కారం పై సానుకూలంగాస్పందించారని ఎమ్మెల్యేబండారుశ్రావణిశ్రీ తెలియజేశారు.



# ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయవద్దు

## - అర్బన్, రూరల్ తహశీల్దార్లను కోరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : తమ సమస్యలపై తహశీల్దార్ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను పరిష్కారంలో ఆలస్యం చేయవద్దని నూతనంగా అనంతపురము అర్బన్, రూరల్ తహశీల్దార్లుగా బాధ్యతలు చేపట్టిన హరికుమర్, మోహన్‌కుమర్ లను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ కోరారు. గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు నూతన తహశీల్దార్లకు పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలోని కురుగుంట సర్వే నంబర్ 41లో ఉన్న లెటర్స్‌ను అప్పటి సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి గత వైసీపీ పాలకుల ఒత్తిళ్లకు తలొగ్గి దళితుల ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమి సబ్ డివిజన్‌ను మార్చి అన్యాయం చేశారన్నారు. సర్వేయర్‌ను ఉద్యోగం నుండి తొలగిచేంత వరకు పోరాటం ఆగదన్నారు. నూతన తహశీల్దార్‌ను కురుగుంటలో పట్టాలు పొందిన దళితుల ఇళ్ల స్థలాలకు వెంటనే కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. తహశీల్దార్ మోహన్‌కుమర్ స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిసి రామంజీ, ఓబుల పతి రాము,కుళ్ళయప్ప, కరెంట్ శివ, చిరంజీవి ,ఓబీ,సుబ్రమణ్యం,సుంకన్న పాల్గొన్నారు.



# హెచ్ఎల్సీ ఆయకట్టుకు 130 రోజులు సాగునీరు ఇవ్వాలి

## - మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి విజ్ఞప్తి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : హెచ్ఎల్సీ పరిధిలోని మిడ్‌పెన్నార్ ఉన్న ఉత్తర, దక్షిణ కాలువ కింద ఉన్న ఆయకట్టుకు 130 రోజుల పాటు సాగునీరు అందించాలని మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వి.శివార్‌రెడ్డిలు గురువారం నగరంలోని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్రలో నీరు సంవృద్ధిగా ఉండటంతో ఈ ఏడాదైనా తమ పంటలకు నీరు సక్రమంగా అందుతుందని రైతు ఆశపడితే ఇరిగేషన్ అధికారులు ఆన్ ఆండ్ ఆఫ్ పద్దతిలో నీరు ఇస్తామని, అరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని చెప్పడంతో రైతులు ఆందోళనకు గురౌతున్నారన్నారు. హంద్రీనీవా నుంచి 10 టిఎంసీలు తాగునీటి అవసరాలకు కేటాయించి, హెచ్ఎల్సీ నుంచి సాగునీరు అవసరాలకు కేటాయించి పీఏబీఆర్ కుడికాలువ,హెచ్ఎల్సీ కాలువ కింద ఉన్న చెరువులను నీటితో నింపాలని కోరారు. హెచ్ఎల్సీ ఆదునీకరణ వెంటనే చేపట్టి శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిల నిర్మాణాలకు నిధులు విడుదల చేయాలని కోరారు.













DULEEP







ADCA




ADCA

# స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ప్రారంభించిన డీఈఓ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి సెలక్షన్స్ లో భాగంగా గురువారం  అనంతపురం గుడ్ చిల్డ్రన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జూడో అండర్ 14 బాల బాలికల ఎంపిక పోటీలను డీఈఓ వరలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సెలక్షన్స్ లో దాదాపు 280 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ పోటీల నిర్వహణలో అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి సుగుణమ్మ, సత్య సాయి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ మొరాజ్ యాదవ్  పాల్గొన్నారు. జూడో గేమ్ సెలక్షన్ కమిటీ మెంబర్లుగా పిడి ప్రతాపరెడ్డి జయసింహ రెడ్డప్ప చామంతి వ్యవహరించారు . ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుంచి 24 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో కోటప్ప పిడి, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎంపికైన విద్యార్థులు

30 కిలోలలో  ఎస్ దర్శన్ తేజ జడ్పీహెచ్ఎస్ బుక్కరాయసముద్రం.
35 కేజీ విభాగంలో డి యశ్వంత్ జడ్పిహెచ్ఎస్ చిగిచెర్ల.
40 కేజీ విభాగంలో విక్రాంత్ జడ్పీహెచ్ఎస్ చిగిచెర్ల.
45 కేజీ విభాగంలో ఎస్ శివ ఎం జె పి పేరూరు.
ం50 కేజీ విభాగంలో కే వరుణ్ కుమార్ సాయి విజ్ఞాన్ స్కూల్.



అనంతపురం-50కేజీ అఫ్జల్ మెహరాజ్ జడ్.పి.హెచ్.ఎస్ చిగిచెర్ల. 25కేజీ విభాగంలో జయసింహ జడ్.పి.హెచ్.ఎస్ నరసన్నకోట ఎంపికయ్యారు.

### బాలికల విభాగంలో..

27కేజీ విభాగంలో మీరాజాస్మిన్ జెడ్పి గర్ల్స్ హై స్కూల్ గుత్తి.
32కేజీ విభాగంలో నాగ శ్వేత ఎం జె పి నార్పల. 36కేజీ విభాగంలో బి ప్రవల్లిక శ్రీ చైతన్య స్కూల్ అనంతపురం. 40కేజీ విభాగంలో బి కావ్య జడ్.పి.హెచ్.ఎస్ నరసన్నకోట. 44కేజీ విభాగంలో ఎస్ కావ్య శ్రీ జడ్పీహెచ్ఎస్ చిగిచెర్ల , 23కేజీ విభాగంలో అక్షయని ఆదిత్య స్కూల్ ధర్మవరం నుండి ఎంపికయ్యారు వీరందరూ ఈనెల 22 నుంచి 24 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని కార్యదర్శులు  సుగుణమ్మ, మొరార్జీ యాదవ్ లు తెలిపారు.




## గర్భిణీలకు సీమంతాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గర్భిణీలను సీమంతాలు చేసి వారికి ప్రోత్సాహాన్ని అందించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఉన్న గర్భిణీలకు సీమంతాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని తెలిపారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట
# ఆమరణ నిరాహార దీక్షకు తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీలో అవకతవకలకు పాల్పడిన డిసిఒను సస్పెండ్ చేయడంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు దళిత, ప్రజా ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు సంఘాల నాయకులు జన్నే చిరంజీవి, మంద రమేష్, మధు ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ధర్నాకు జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు, మెరిట్ ర్యాంకు వచ్చి సీట్లు దక్కకపోయినా బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.